ప్రజాశక్తి

ఆదివారం 22 సెప్టెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, పాశం రామారావు తదితరులు

27న గుర్రం జాషువా జయంతి సభ

సాహితీ వేత్త, ఆచార్య గుమ్మా సాంబశివరావు, గేయ రచయిత గంటేడ గౌరునాయుడుకు పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 129వ జయంతి సభ ఈనెల 27న సాయంత్రం 4 గంటలకు 2/7 బ్రాడీపేటలోని గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో శనివారం ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు. సభలో మాజీ ఎమ్మెల్సీలు ఎమ్.వి.ఎస్.శర్మ, వి.బాలసుబ్రమణ్యం, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగారు మోహన్ ప్రసంగిస్తారన్నారు. ఈ సందర్భంగా జాషువా సాహితీ పురస్కారం-2024ను ప్రముఖ అభ్యుదయ కవి, సాహితీ వేత్త, ఆచార్య గుమ్మా సాంబశివరావుకు, ప్రముఖ సాహితీ వేత్త, 'పాడుదమా స్వేచ్ఛా గీతం' గేయ రచయిత గంటేడ గౌరునాయుడుకు అందచేస్తున్నట్లు తెలిపారు. కవులు, కళాకారులు, సాహితీ ప్రియులు, మేధావులు సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు మాట్లాడుతూ జాషువా ఉమ్మడి గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతంలో జన్మించడం జిల్లాకు గర్వకారణమని, సమాజంలో రుగ్మతులకు వ్యతిరేకంగా జాషువా పోరాడారని చెప్పారు. కుల, మత, ప్రాంతీయ తత్వాలకు వ్యతిరేకంగాను, కుల వివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా తన సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్యం చేశారన్నారు. మహిళలపై అత్యాచారాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా తన కలాన్ని, గళాన్ని ఎక్కుపెట్టారని అన్నారు. నేటి ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన సాహిత్యాన్ని ప్రజలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. జాషువా స్వయంగా అంటరానితనాన్ని, కుల వివక్షతను ఎదుర్కోన్నారని, మతోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ సర్వ మానవ సమానత్వాన్ని బోధించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఇ.అప్పారావు, ఎం.కిరణ్, వై.కృష్ణకాంత్, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మందు షాపుల కోసం పావులు

బినామీల పేరుతో ఎమ్మెల్యేల మంతనాలు - వ్యాపారం కొనసాగింపునకు వైసిపి నేతల యత్నాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు ఒకటో తేదీ నుంచి నూతన మద్యం విధానం అమలుకు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో మద్యం వ్యాపారంపై ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. గత ఐదేళ్ల కాలంలో మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహించింది. ఇందుకోసం ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులను నియమించి మద్యం వ్యాపారాన్ని గత ప్రభుత్వమే నేరుగా కొనసాగించింది. అయితే నాశిరకం మద్యం అధిక ధరలకు అమ్మడంతో గత ప్రభుత్వంపై మందుబాబుల్లోనే అసంతృప్తి ఏర్పడింది. వైసిపి ప్రభుత్వం ఘోరంగా పరాజయం పాలైన తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత క్వార్టర్ ధర రూ.99గా నిర్ధారిస్తూ 2019కి ముందున్న మద్యం విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కొన్నేళ్లుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో 245 మద్యం దుకాణాలు, 185 బార్లు కొనసాగుతున్నాయి. నూతన విధానంలో కూడా ఇదే సంఖ్యలో దుకాణాలు, బార్లు కొనసాగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రైవేటు వ్యక్తుల ద్వారా మద్యం వ్యాపారానికి ప్రభుత్వం సిద్ధం కావడంతో దుకాణాలు, బార్లను కైవసం చేసుకునేందుకు టిడిపి, వైసిపి నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు దరఖాస్తు చేసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 2019 మంది ఎక్కువ దుకాణాలు టిడిపికి చెందిన వారివే ఉండేవి. తిరిగి ఇదే పద్ధతిలో దుకాణాలను కైవసం చేసుకునేందుకు టిడిపి నాయకులు సన్నద్ధమయ్యారు. కొంతమంది ఎమ్మెల్యేలు బినామీ పేర్లతో మద్యం వ్యాపారంలో భాగస్వాములు అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో తాము చెప్పిన వారికే దుకాణాలు దక్కేలా అధికారులతో చర్చిస్తున్నారు. మద్యం వ్యాపారం చేయని టిడిపి నాయకులున్న చోట వైసిపి నాయకులు టెండర్ల దాఖలుకు సిద్ధం అవుతున్నారు.

గుంటూరులో టిడిపి, వైసిపి ▶ 2లో

కూటమి సర్కారులో నెరవేరని ఆశలు

వీక్షణం 8లో

విద్యార్థుల కదలికలపై నిత్యం పరిశీలన

విద్యా సంస్థల నిర్వాహకులకు ఎస్పీ ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి : ప్రైవేటు విద్యా సంస్థల్లో అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ కోరారు. గుంటూరులోని ప్రైవేటు విద్యా సంస్థల నిర్వాహకులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. విద్యార్థుల కదలికలపై పరిశీలన ఉండాలని, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. విద్యార్థుల సమస్యలను కూడా ఎప్పటికప్పుడు అధ్యాపకులు, ఉపాధ్యాయులు పరిశీలించాలన్నారు. ఘటన జరిగిన తరువాత ఇబ్బంది పడటం కంటే జరగకుండా నివారించడంతోనే గొప్ప విజయం సాధించినట్టు అవుతుదన్నారు. విద్యా సంస్థల వద్ద ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏదైనా సంఘటన జరిగితే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100, 8688831568 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. మైనర్ పిల్లల డ్రైవింగ్ గురించి, ఈవ్‌టీజింగ్ నియంత్రణకు పోలీసు శాఖ కూడా చర్యలు తీసుకోవాలని విద్యా సంస్థల నిర్వాహకులు కోరారు. సమావేశంలో ట్రాఫిక్ డిఎస్‌పి రమేష్, స్పెషల్ బ్రాంచి డిఎస్‌పి సీతారామయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్జికర్ రోగికి జిజిహెచ్‌లో బైపాస్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి: రేషన్ కార్డు లేకపోయినా.. ఆసుపత్రికి వచ్చిన రోగిని చేర్చుకుని రూ.8 లక్షల విలువైన బైపాస్ ఆపరేషన్‌ను ఉచితంగా చేసినట్లు గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. కార్డియో థోరాసిక్ వార్డులో విజయవంతంగా ఆపరేషన్ చేసిన రోగిని ఆయన శనివారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కోల్‌కత్తాకు చెందిన చేతివృత్తిదారుడైన భైరవదత్తు వైద్యురాలిని రేప్ చేసిన ఆర్జికర్ మెడికల్ కళాశాలలకు గుండె నొప్పితో వెళ్లారు. అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో గుంటూరుకు వచ్చారు. గుండె సంబంధిత వైద్యులు పరీక్షలు చేసి గుండెకు రక్తం సరఫరా చేసే మూడు రక్త నాళాలు మూసుకుపోయినట్లు నిర్ధారించారు. అనంతరం కార్డియో థోరాసిక్ విభాగానికి పంపించారు. మూడ్రోజుల కిందట కార్డియో థోరాసిక్ వైద్యులు డాక్టర్ పేరం కుప్పస్వామి ఆధ్వర్యంలో విజయవంతంగా బైపాస్ ఆపరేషన్ చేశారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సూపరింటెండెంట్ తెలిపారు. ఆపరేషన్‌లో భాగస్వాములైన డాక్టర్ ఏమీబా, డాక్టర్ రామరాజు, డాక్టర్ స్వర్ణలతను అభినందించారు.

ముఖ్య అతిథులు

శ్రీ ఎం.ఎ.బేబి, సిపిఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, కేరళ మాజీ విద్యా మంత్రి
శ్రీ బి.వి.రాఘవులు, సిపిఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు
శ్రీ కె.పార్థసారథి, గృహ నిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి, టిడిపి నాయకులు
శ్రీ బొత్స సత్యనారాయణ, ఎంఎల్‌సి, వైసిపి నాయకులు
శ్రీ మతి వై.ఎస్.షర్మిల, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు
శ్రీ కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి
శ్రీ ఎం.ఏ.గఫూర్, సిపిఐ (యం) కేంద్ర కమిటీ సభ్యులు
శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ మంత్రివర్యులు
శ్రీ శీరం రమేష్, ఆమాద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్
శ్రీ విద్యా సాగర్, వి.సి.కె. రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ బి.బంగార్రావు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ కార్యదర్శి
శ్రీ జాస్తి కిషోర్ బాబు, సిపిఐ (ఎంఎల్)
శ్రీ కాటం నాగభూషణం, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి
శ్రీ జానకి రాములు, ఆర్ఎస్‌పి
శ్రీ జయవర్ధన్, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి
శ్రీ బి.ఎస్. అమర్ నాథ్, ఎస్‌యుసిఐ (సి) రాష్ట్ర కార్యదర్శి
మరియు జనసేన తదితర రాజకీయ పార్టీల రాష్ట్ర నాయకులు పాల్గొని నివాళులర్పిస్తారు.

సభాధ్యక్షులు : వి.శ్రీనివాసరావు, సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి

22 సెప్టెంబర్ 2024 ఆదివారం ఉ॥10 గంటలకు

స్థలం: ఎంబి విజ్ఞాన కేంద్రం, చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియం, విజయవాడ

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) - ఆంధ్రప్రదేశ్ కమిటీ

వైసిపికి ఐదుగురు కార్పొరేటర్ల రాజీనామా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరుకు చెందిన పలువురు కార్పొరేటర్లు శనివారం వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈమేరకు వైసిపి అధినేత వైఎస్ జగన్‌కు లేఖలు పంపారు. కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, సంకూరి శ్రీనివాసరావు, మహ్మద్ సజీదా భాను, అయిశెట్టి కనకదుర్గ, ఇర్రి ధనలక్ష్మి వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గత ఎన్నికల ముందు, తరువాత ఇప్పటికే వైసిపి నుంచి గెలిచిన దాదాపు 10 మంది టిడిపిలో చేరారు. తాజాగా వీరంతా జనసేనలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. మరోవైపు ఒక పార్టీ తరుపున ఎన్నికయిన వారు ఆ పార్టీకి కాకుండా పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో పోటీ చేయాలని వైసిపి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త నూరిఫాతిమా డిమాండ్ చేశారు. నాలుగేళ్ల పదవి అనుభవించి ఇప్పుడు పార్టీ ఓడిపోగానే మరో పార్టీలోకి వెళ్లడం ఏ మేరకు సబబు అమె వ్యాఖ్యానించారు.

మందు షాపుల కోసం పావులు

(మొదటి పేజీ తరువాయి)

నేతల మధ్య అంతర్గత అవగాహన ఉందనే విమర్శలూ లేకపోలేదు. ఆ తరహా రాజకీయాలకు చెక్ పెట్టాలని మంత్రి నారా లోకేష టిడిపి నగర నాయకులకు సూచించినా కుమ్మక్కు రాజకీయాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వైసిపి నాయకుల అధీనంలో ఉన్న బార్లను టిడిపి వారు టెండర్ల ద్వారా స్వాధీనం చేసుకుంటారా లేదా నీకింత.. నాకింత అంటూ కొనసాగిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు టిడిపిలో కొంత మంది ఎమ్మెల్యేలు మద్యం వ్యాపారానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకోగా కొంతమంది మాత్రం తమ అనుయాయుల ద్వారా దుకాణాలను నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా పల్నాడు ప్రాంతానికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు మద్యం దుకాణాలను తమ అనుయాయులకు వచ్చేలా ప్రయత్నిస్తున్నారు. అంతేగాక తమకు దుకాణం రాదని తెలిసిన ఇతర వ్యాపారులు టెండర్లు దాఖలుకు ఈసారి వెనుకంజ వేస్తున్నారని తెలిసింది. దరఖాస్తుకు తిరిగివ్వని డిపాజిట్టు రూ.2 లక్షలుగా ప్రకటించడంతో కొంతమంది విముఖత వ్యక్తం చేస్తున్నారు.

'ప్రభుత్వం చేసిందేమీ లేదు'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇది మంచి ప్రభుత్వమని ప్రజా ప్రతినిధులు ప్రచారం చేయడం కాదని ప్రజలు విశ్వసించి అనాలని నరసరావుపేటకు చెందిన నైతిక ఉద్యమ కార్యకర్త ఈదర గోపిచంద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలాది మందికి పింఛన్లు తగ్గించి కొద్దిమందికి పెంచడం మినహా సంక్షేమం, అభివృద్ధి పరంగా ప్రభుత్వం చేసిందేమీ లేదని, విశాఖ ఉక్కు సహా, ప్రభుత్వ వైద్య విద్యను, కళాశాలలను సైతం ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అమ్మే పథకం పన్నుతున్నారని విమర్శించారు.

పారిశుధ్య కార్మికులకు రేపు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండల పరిధిలోని 20 గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్న కార్మికులకు ఈనెల 23న పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తామని సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ విద్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసీజీ, రక్త పరీక్షలు, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారన్నారు.

సీతారామిరెడ్డికి వైద్యులు, సిబ్బంది నివాళి

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీహెచ్‌ఏగా పనిచేస్తున్న డి.సీతారామరెడ్డి మృతి నేపథ్యంలో ఆయన భౌతిక కాయాన్ని వైద్యులు శనివారం సందర్శించి నివాళులర్పించారు. వీరిలో డాక్టర్ ఎన్.కృష్ణారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, హేమ, సూపర్వైజర్లు శర్మ, అంకమ్మరావు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఉన్నారు.

లాభసాటి వ్యవసాయం కోసం 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రూపొందించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమ వాల్‌పోస్టర్లను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, డిఎఒ ఐ.మురళి తదితరులు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో శనివారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం క్రింద ప్రతి మంగళ, బుధ వారాల్లో వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల అధికారులు, వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలతో కలిసి, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసికొని పాల్గొనాలని ఆదేశించారు. ఆ రెండ్రోజుల్లో 4 గ్రామాలను సందర్శించి రైతులకు తగిన సూచనలు, సలహాలు అందించాలన్నారు. ఐ.మురళి మాట్లాడుతూ రైతులకు విజ్ఞానం, నైపుణ్యాలు, కొత్త పద్ధతులను వివరించి నాణ్యమైన పంటల ఉత్పత్తులు, నిల్వ పద్ధతులపై అవగాహన కల్పింస్తామని చెప్పారు. ఖర్చును తగ్గించటం, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించటం, ఉత్పాదకతను పెంచటం, రైతు ఆదాయాలను పెంచడం ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు.

ఉన్నవ నాగేశ్వరరావుకు ఘన నివాళులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఖాశీం

నిరంతరం బడుగు, బలహీన వర్గాల సమస్యలపై గర్జించిన ప్రజా కళామండలి రాష్ట్ర కోశాధికారి ఉన్నవ నాగేశ్వరావు మృతి ప్రజా కళామండలికి తీరని లోటని ప్రొఫెసర్ ఖాశీం అన్నారు. శుక్రవారం మృతి చెందిన నాగేశ్వరావు అంత్యక్రియలు శనివారం నిర్వహించగా తొలుత సంతాప సభలో ప్రొఫెసర్ ఖాశీం మాట్లాడారు. ప్రజల పక్షాన పోరాటానికి తన కుటుంబమే సైన్యంగా ప్రజా కళా మండలికి నాగేశ్వరరావు అంకితం చేశారని కొనియాడారు. నివాళు లర్పించిన వారిలో లక్ష్మణ్, చంద్రశేఖర్, కోటి, కొండారెడ్డి, ఎన్.కృష్ణ, నవజ్యోతి, డి.జ్ఞాన్‌రాజ్‌పాల్, జె.పాలరాజ్ ఉన్నారు.

ఓటరు సర్వే పూర్తి.. సలహాలివ్వండి..

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఓటర్ల జాబితా సవరణకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్‌డిఒ వి.మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ఇంటింటికీ సర్వే శనివారంతో పూర్తయిందని, పోలీంగ్ కేంద్రాల చేర్పులు మార్పులపై సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు ఎ.సాంబయ్య జాన్‌బాబు, బిజేపి నాయకులు కె.శంకరరావు, మున్సిపల్ కమిషర్ కె.షమి, సత్తెనపల్లి, ముప్పాళ్ల, నకరికల్లు తహశీల్దార్లు కెఎస్ చక్రవర్తి, భవానీశంకర్, పుల్లారావు పాల్గొన్నారు.

అందరికి ఆరోగ్యం-సంపదపై సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అందరికీ సమృద్ధిగా ఆరోగ్యం, సంపద అనే అంశంపై నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామ పరిధిలోని ఎంఎఎం కాలేజీలో శనివారం సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు అధ్యక్షత వహించగా గ్లోబల్ డాక్టర్స్ సర్వీస్ ట్రస్ట్ (లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ గ్లోబల్ డాక్టర్స్) మేనేజింగ్ డైరెక్టర్ కామినేని వెల్త్ క్రియేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్ కామినేని అచ్యుతబాబు మాట్లాడుతూ అధిక శాతం వ్యాధులు ఒత్తిడి కారణంగానే వస్తాయని, ఒత్తిడిని తగ్గించుకుంటే వ్యాధుల నుండి బయటపడవచ్చని అన్నారు. ఆహారంలో స్వల్ప మార్పులు చేసుకుంటూ, వ్యాయామం చేస్తూ ఒత్తిడిని తగ్గించుకో వచ్చని సూచించారు. సంపదను మనతోపాటు సమాజానికి కూడా సేవ చేయడానికి వినియోగించా లన్నారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రామారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశకి - పల్నాడు జిల్లా

నరసరావుపేట రోటరీ క్లబ్, శంకరకంటి ఆస్పత్రి పెదకాకాని గుంటూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గతనెల 11న నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో 90 మందిని ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. ఆపరేషన్ చేయించుకున్న వారిక శనివారం డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో వైద్య పరీక్షలు చేసి, కళ్లజోళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ చింతల్ లఖానీ, రోటరీ జిల్లా 315 అసిస్టెంట్ గవర్నర్ ఎం.సుమిత్ర కుమార్, నరసరావుపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు కె.రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ ఎస్.శివకుమార్, రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ ఎస్.కె.జిలానీ మాలిక్, సభ్యులు డి.వి.ఎస్.ఎన్. పున్నారావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పాఠశాలకు 32 కంప్యూటర్లు వితరణ

ప్రజాశక్తి - రెంటచింతల

స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలకు 32న కంప్యూటర్లను ఎంఎల్‌ఆర్ ఫౌండేషన్ శనివారం అందించింది. సంస్థ ప్రతినిధి సిఎ ప్రసాద్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాన్ని పెంచడం కోసం వీటిని అందించినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు తేలికగా అర్థమయ్యేలా పాఠాలు ఏ విధంగా బోధించాలని అంశంపై ఎంఎల్ఆర్ ఫౌండేషన్ సభ్యులు అవగాహన కల్పించారు. మేనేజర్ కళ్యాణ్, విఆర్ శర్మ, కె.రవికుమార్ పాల్గొన్నారు.

వరద బాధితులకు సత్యసాయి విద్యావిహార్ విద్యార్థుల విరాళం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

విజయవాడ వరద బాధితులకు మాచర్ల పట్టణంలోని సత్యసాయి విద్యావిహార్ పాఠశాల విద్యార్థులు రూ 62 వేల విరాళాన్ని సత్యసాయి ట్రస్ట్‌కు పంపినట్లు స్కూల్ కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఈ మొత్తాన్ని సేకరించారని చెప్పారు.

మనోభావాలను దెబ్బతీసిన వైసిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తిరుపతి లడ్డు విషయంలో భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వైసిపి ప్రభుత్వం వ్యవహరించిందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విమర్శించారు. నరసరావుపేటలోని టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ లడ్డు ప్రసాదంలో నాసిరకం నెయ్యిని వాడిన వారు ఎంత పెద్ద వారైనా కూటమి ప్రభుత్వం విడిచిపెట్టదన్నారు. నరసరావుపేటలో ఉన్న బిర్యానీ సెంటర్లలో కల్తీ నూనె వాడుతున్నారని, ఆ హోటళ్లపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనవెంట టిడిపి నాయకులు కపిలవాయి విజయ్ కుమార్ ఉన్నారు.

లింగంగుంట్లలో స్వచ్ఛతా హీ సేవ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

'స్వచ్ఛత హీ సేవ'లో భాగంగా మండలంలోని లింగంగుంట్ల-2 గ్రామ సచివాలయం బోయకాలనీలో శనివారం రోడ్లు శుభ్రం చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు జి.పెద్దిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె.వి శివప్రసాద్ ఆధ్వర్యంలో రోడ్డుపక్కన వున్న పిచ్చి మొక్కలను తొలగించారు. మురుగు కాల్వల్లో పూడిక తీసి బ్లీచింగ్ చల్లించారు.

దేవాలయం వద్ద ప్రసాదం పంపిణీ

ప్రజాశక్తి - కారంపూడి : స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రసాదం పంపిణీ చేశారు. మహాత్మా గాంధీ హాస్పిటల్ డాక్టర్ డి.శ్రీకాంత్ ప్రసాద్ (కిడ్నీ స్పెషలిస్ట్), ఎ.భాస్కర్, పద్మావతి, ఎస్.నాగేశ్వరావు, ధనలక్ష్మి, మధు అమర్, మల్లేశ్వరి, కె.మహేష్, దుర్గాభవాని, కె.గోపాలకృష్ణ నాగ పద్మావతి ఆర్థిక సాయం చేశారు.

ప్రజాశక్తి - కారంపూడి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం కారంపూడిలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే మాట్లాడారు. 100 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ పాలనను వివరించారు. అనంతరం స్వచ్ఛత ర్యాలీని ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వందరోజుల పాలనపై కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం పాకాలపాడులో శనివారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

కూటమి ప్రభుత్వం దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు టిడిపి జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు. పెదకూరపాడు, పొడపాడు, గారపాడు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. వి.అప్పారావు, మోహిద్దీన్, మీరావలి, ప్రసాదు, కమలేష్, రమేష్, కోటయ్య పాల్గొన్నారు.

గురజాడ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కమిషనర్ తదితరులు

గురజాడకు కమిషనర్ నివాళి

ప్రజాశక్తి-గుంటూరు :తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు కృషి చేసిన మహాకవి గురజాడ అప్పారావు అని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం గురజాడ జయంతి సందర్భంగా నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆయన చిత్ర పటానికి కమిషనర్, అధికారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కష్ణయ్య, సిటి ప్లానర్ రాంబాబు, మేనేజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

అభ్యుదయ కవితా పితామహుడుగా బిరుదుగాంచిన గురజాడ వెంకట అప్పారావు 162వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్‌తేజ, డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపియం లక్ష్మీకుమారి, డిఆర్ఒ పెద్దిరోజా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు, కలెక్టరేట్ హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లోని హరిబాబు కమిటీ హాల్ చిల్డ్రన్స్ ట్యూషన్స్ హోంలో గురజాడ వెంకట అప్పారావు 163వ జయంతి నిర్వహించారు. ఈ లూథర్‌పాల్, ఆది నికల్సన్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి జాషువా జయంతి వారోత్సవాలు

మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఈనెల 22 నుంచి మహాకవి జాషువా జయంతి వారోత్స వాల్లో భాగంగా శనివారం జాషువా పద్యానికి పట్టాభిషేకం కార్యక్రమం జరుగుతుందని మాజీ శాసనసభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు తెలిపారు. శనివారం ఉదయం నగరంపాలెంలోని మహాకవిజాషువ విగ్రహం వద్ద జాషువా పద్యానికి పట్టాభిషేకం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ జాషువా పద్యానికి పట్టాభిషేకం పేరుతో 22వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలోని అన్నమయ్య కళావేదిక వద్ద మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అధ్యక్ష తన సభ జరుగుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో మాదా రాదా, జాన్ బాబు, జిలాని, రాజపుత్ర సత్యం సింగ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - మేడికొండూరు :ద్విచక్ర వాహనాన్ని ఆయిల్ ట్యాంకర్ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పేరేచర్ల నరసరావుపేట బైపాస్ రోడ్డులో శనివారం జరిగింది. కాకినాడ నుండి కర్నూలుకు వెళ్లే ఆయిల్ ట్యాంకర్ మార్గమధ్యలో పేరేచర్ల నరసరావుపేట రోడ్ లోని సర్వీస్ రోడ్ బైపాస్ వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది ద్విచక్రవాహనం పై ఉన్న ఎం లక్ష్మణ నాగ సురేంద్ర (20) లారీ వెనక టైర్ కింద పడడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడు ఫిరంగిపురం మండలం నుదురు పాడు గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మేడికొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - మేడికొండూరు : విద్యుత్ వైర్లు దొంగలించుకుని పోతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన మండలంలోని పేరేచర్ల లో శనివారం తెల్లవారు జామున జరిగింది. మండల కేంద్రమైన ఫింగపురంలో నిర్మాణములో ఉన్న ఒక అపార్ట్మెంట్లో విద్యుత్ వైర్లను దొంగతనంగా తీసుకెళుతున్నట్లు తేలింది. పల్నాడు జిల్లా వినుకొండ కు చెందిన కొండ్రగుట్ల శివకృష్ణ, పేరేచర్ల గ్రామానికి చెందిన దేవకొండ అనిల్, షేక్ అబ్దుల్ కరీం, ఉప్పు తల సాయిలను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:1691/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Tejaswi Boutique, Rep. by its Proprietor
Movva Padmaja ..... Defendant
To.
Tejaswi Boutique, Rep. by its Proprietor
Movva Padmaja, W/o. Vasudeva Rao,
R/o. Srihari Residency, 2nd and 3rd Floor,,
1st Cross, Brundhavan Gardens, Opp.
Spencers Road, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:01-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:01-10-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:110/ 2023

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Kothapalli Ravindranath ..... Defendant
To.
Kothapalli Ravindranath,
S/o. Pulla Rao,R/o. #7-6-1105/1,
2/6 Line Vengalarao Nagar, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:03-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:03-10-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

ఆర్డర్ 41 రూల్-3 మరియు సెక్షన్-5 లిమిటేషన్ యాక్టు ప్రకారం నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ 1619/2023 ఇన్ ఎ.యస్. /2023

బిట్వీన్:
పల్లపు క్రిష్ణ వగైరాలు
...పిటీషనర్లు/అప్పిలెన్స్(వాదులు)
మరియు
1.రాయపాటి గంగారావు వగైరాలు
...రెస్పాండెంట్లు (ప్రతివాదులు)
3వ రెస్పాండెంటు
కంచేటి శివబాబు తండ్రి సుబ్బయ్య, హిందువు, వయస్సు:45, వ్యాపారం, నివాసం:స్తంభాలగరువు, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా.

పై వారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పిటీషనర్లు అప్పిలెంట్లు సత్తెనపల్లి సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో ఓ.యస్.నెం.270/16 నంబరున వేసిన దావాలో కోర్టువారి తీర్పుపై పై కోర్టులో అప్పీలు దాఖలు చేసియున్నారు. అప్పీలు దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యము 270 రోజులు క్షమించి అప్పీలును ఫైలులోనికి తీసుకోవలసినదిగా కోరుచూ పై నెంబరు ఐ.ఎ 1619/2023 పిటీషను దాఖలు చేయగా పిటీషన్‌లో మీ నోటీసు నిమిత్తం ది.01-10-2024కు వాయిదా అయి ఉన్నది. కనుక వాయిదా రోజున ఉదయం గం.10-30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేనియెడల మీ పరోక్షమందు పిటీషనుపై తీర్మానము జరిపి అప్పీలును ఫైలులోనికి తీసుకో బడునని తెలుసుకోగలరు.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా ది.01-10-2024

సం/-
డి.బాపయ్య చౌదరి,
పిటీషనర్లు, అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
Dispute No: 64/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt.Ltd.,
Rep.by its Senior Manager, Arundelpet,
Guntur .....Disputent
And
Mr. T. Prasanna Kumar & Other
... Opponents
To,
Opp. No-7: Turaka Nireekshana Kumar
S/o. late Bhakthavatsalam,
Opp. No-8: Turaka Sudarsana Kumar,
S/o. late Bhakthavatsalam,
Opp.No-10: Mrs. Turaka Bhakthavatsala Kumari, D/o. late Bhakthavatsalam,All are R/o.D.No.7-187, Behind Main Road, Near Panchayati Office, Murikipudi (PO), Chilakaluripet,(Md) Palnadu (Dt.).

Please take notice that the above dispute is filed against opponents for recovery of amount. The Opponent No. 7,8 & 10 are not take the court notices from the Hon'ble Deputy Registrar of Chits, Guntur. Hence the Suit is posted to 08-10-2024 for appearence of you before the Deputy Registrar of Chits, Guntur at 2.00 PM by person or through an Advocate. If you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the matter available.

(By the Order of the Hon'ble Deputy Registrar of Chits, Guntur)
Hearting Date: 08-10-2024

FOREMAN/SR.BRANCH MANAGER M/S
Margadarsi Chit Fund Pvt.Ltd.,
Arundelpet
Branch, Guntur.
9618771325, 9885181858.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఏస్.221/2024

మాచర్ల శ్రీరామమూర్తి ...అప్పిలెంటు
ఏదిరి
దామచర్ల వీరబ్రహ్మాం ...రెస్పాండెంటు

నోటీసు

టు:
దామచర్ల వీరబ్రహ్మాం, తండ్రి రామయ్య, రిటైర్డు ఎంప్లాయి, సంతగుడిపాడు(గ్రామం), రొంపిచర్ల మండలం, పల్నాడు జిల్లా.

మీపై పై నంబరున అప్పీలును అప్పిలెంటు దాఖలు చేసియుండి మీకు కోర్టు ద్వారా రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ బుద్ధిపూర్వకముగా తీసుకోనందున శ్రీకోర్టువారు పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయుటకై ఉత్తర్వులు ఇచ్చినందున మీరు స్వయముగా కాని, అడ్వకేట్ ద్వారా కాని పై కోర్టువారి ఎదుట ది.01-10-2024న ఉదయం 10-30 ని॥ల లగాయితు హాజరై అభ్యంతరములు తెలుపకొనని ఎడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు అప్పీలును చట్టప్రకారము తీర్మానము చేయబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:01-10-2024

ఇట్లు
గొట్టిపాటి వెంకట సుబ్రహ్మణ్యం,
అప్పిలెంటు తరపు అడ్వకేటు,
అరండల్‌పేట, నరసరావుపేట,
సెల్:8309594090

CHANGE OF NAME

I, TALASILA LAVANYA W/o TALASILA MAHENDRA, R/o Flat 101, Vinayaka Residency Housing Board Colony. Repalle-522265, Guntur District, A.P, India., have changed my name from the existing (before marriage) DULIPALLA LAVANYA to (after marriage on 25th April 2003) TALASILA LAVANYA W/o TALASILA MAHENDRA as per affidavit dated: 19/09/2024 executed in presence of Notary Public, Vijayawada.

వేలం ప్రకటన

THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: TENALI
E.P. 29/2023 in O.S. 485/2020

Between:
Godavarthi Bhaskar Rao,
S/o. Rama Koteswara Rao, Tenali..DHR
And
Ganji Naveen Krishna,
S/o. Nageswara Rao, Tenali ...JDR

పై నెంబరు ఇ.పి.లో డిక్రీ బాకీ వసూలు నిమిత్తము జె.డి.ఆర్ యొక్క ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారిచే ది. 21-10-2024న ఉ॥గం॥ 10-00 ని॥ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొన వచ్చును.

Schedule:

Schedule property situated Guntur District, Tenali Sub-registrar, Tenali Municipality, within the Municipal survey 12th ward 8th block, T.S.No : 496/1,496/3, 496/4, 496/5, 496/6, 496/7, 498/1 within the boundaries. East: Agutu Sivamma's Property haddu, 69 ft., South: Chatu Rajeswari's Property haddu 31.9 ft., West: Gaddipati Samrajayam's Property haddu, 71 ft, North: Municipality Bazar haddu 63 Ft. Within the above boundaries an extent of sq 242 Yds. equal to 202.74 mts, within the boundaries built ground floor R.C.C daba 1451 sq.ft., first floor built 1451sq.ft., second floor built 1451sq.ft., third floor built 1451sq. ft. within all floors latrine and bath rooms and electric meters No's 38783, 47431, 47430, 42181, 42182, 42180, 47428, 47429 and meter deposits and electric fittings within the building door No: 4-30-1/1, and municipal assessment no: 1028024500 RCC third floors daba house with in ½ undivided share.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
DHR Value Rs. 25,00,000/-
Amina Value Rs. 75,00,000/-
Sale Date: 21-10--2024
F. Hg:. 28-10-2024.

నోట్ - 1: ఇ.సి. దాఖలా 80/229 కాలము ప్రకారము గంజి శివ పార్వతి గారి ద్వారా జె.డి.ఆర్.కి మరియు గంజి నరేన్ కృష్ణకు గిఫ్ట్ సెటిల్మెంట్ ద్వారా డాక్యుమెంట్ నెం. 1899/ 2015 SRO WEST TENALI. Dt: 16-6-2015గా సంక్రమించినది.
2: ఇ.సి. దాఖలా 7/229 కాలము ప్రకారము జె.డి.ఆర్. మరియు గంజి నవీన్ కృష్ణ కలసి ది. 05-05-2023వ తేదిన డాక్యుమెంట్ నెం.2700/ 2023 గా SRO TENALI. Hero Fin Corp. Ltd., Begampet, Hyderabad, వారికి డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ చేసి యున్నారు.
3: శ్రీకోర్టువారు ది. 11-12-2020న జప్తుచేసి యున్నారు. కాబట్టి సదరు డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ నకు లోబడి వుండనవసరం లేదు.

T.Padmavathi, DHR Advocate, Tenali.

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR

OS No:1858/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Vaylisala Sudhakar ..... Defendant
To.
Vaylisala Sudhakar, S/o. Venkata Ratnam,
#7-6-846-175/319, Rajeswara Rao Colony,
4th Line, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:17-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:17-10-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ నరసరావుపేట వారి కోర్టులో..
E.P 61/2022 IN Dispute No.148/2017

Between:
M/S కల్పతరువు చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చిలకలూరిపేట Rep.by it's foreman
గుండాల వెంకటేశ్వరరావు. ...DHR
AND
A.నరేంద్ర కుమార్ and others ...JDRS.
To,
JDR.1) అన్నే నరేంద్ర కుమార్ S/o కృష్ణమూర్తి,
JDR.2) అన్నే హేమ సుధారాణి W/o నరేంద్ర కుమార్,
JDRS 1వ మరియు 2వ నెం. వారల యొక్క ఇంటి డోర్ నెం. 4-4-173/2, 7/2 Lane, చంద్రమౌళి నగర్, వెంకట సాంబశివ రెసిడెన్సి, గుంటూరు స్థిర నివాసము.

పై. నెం గల EP లో 1 మరియు 2వ వారు ప్రతివాదులు అయి ఉన్నారు. శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం పై నెం.గల EP లో శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఎన్నిమార్లు నోటీసులు పంపినను మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. శ్రీ కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారము ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెం. EP ది.24-09-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 కు మీరు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

వాయిదా ది. 24-09-2024.

ఇట్లు.
పి.పాండురంగారావు,
పి.పురుషోత్తమరావు, DHR తరపు న్యాయవాదులు.

ఒరిజినల్ మార్కుల లిస్ట్ పోయినవి

సత్తెనపల్లి మండలం, నందిగామ గ్రామానికి చెందిన నాగండ్ల శ్యామల, తండ్రి మల్లేశ్వరరావుకు చెందిన 10వ తరగతి ఒరిజినల్ మార్కుల సర్టిఫికెట్ పోయినది. 2003-2004 విద్యాసంవత్సరంలో నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివి ఉత్తీర్ణత సాధించిన మార్కుల లిస్ట్ పోయినది. జిరాక్స్ తీయించు కునేందుకు 25-06-2024 న నందిగామ నుండి సత్తెనపల్లి ఆటోలో వస్తుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు.

ఇట్లు
నాగండ్ల శ్యామల, తండ్రి మల్లేశ్వరరావు,
నందిగామ, సత్తెనపల్లి మండలం,
పల్నాడు జిల్లా

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఏ.యస్.నెం.59/2016

బిట్వీన్:
1.పొదిలి వాసు
2.పొదిలి కృష్ణ
3.పొదిలి మహాలక్ష్మి(డైడ్) ...అప్పిలెంట్స్
మరియు
1.బుడ్డి శ్రీనివాసరావు
2.పొదిలి వెంకటేశ్వర్లు
3.చుండు శివకుమారి
4.మానం భాగ్యశ్రీ
5.మానం లతశ్రీ ...రెస్పాండెంట్లు
టు:
4వ రెస్పాండెంటు:-
మానం భాగ్యశ్రీ తండ్రి(లేటు) శ్రీనివాసరావు,
నివాసం. యడ్లపల్లి గ్రామం, చుండూరు మండలం,
గుంటూరు జిల్లా.
5వ రెస్పాండెంటు:-
మానం లతశ్రీ తండ్రి(లేటు) శ్రీనివాసరావు,
నివాసం. యడ్లపల్లి గ్రామం, చుండూరు మండలం,
గుంటూరు జిల్లా.

పై నెంబరుగల అప్పీలు పిటీషన్‌లో అప్పిలెంటు మీ వగైరాల పై అప్పీలు పిటీషన్ దాఖలు చేయగా మీలో 4,5 రెస్పాండెంట్లు అయిన మీకు ఎన్ని పర్యాయములు అప్పీలు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. పై అప్పీలులో మీ హాజరు నిమిత్తం ది.30-09-2024న వాయిదా అయి వున్నది. వాయిదా రోజు ఉదయం 10-30 గం॥లకు మీరు స్వయంగా కాని, మీ న్యాయవాది ద్వారా కాని పైకోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. అట్లు హాజరు కానియెడల మీ పరోక్షమున అప్పీలు పిటీషనర్‌ను విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా:30-09-2024
సత్తెనపల్లి
తేది:21-09-2024

జి.మార్కురావు బి.ఎ.,బి.ఎల్.,
యమ్.వి.చలపతిరావు, ఎల్.ఎల్.బి.,
అప్పిలెంటు తరపు న్యాయవాదులు,
సత్తెనపల్లి, పల్నాడు జిల్లా,
సెల్:9397689096.

100 రోజుల్లో 7707 ఇళ్ల నిర్మాణం

అధికారులకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశం - పలు అంశాలపై సమీక్ష

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇళ్ల నిర్మాణం త్వరితగతిన చేపట్టేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. ఈ అంశమై జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో అధికారులతో కలెక్టర్ శనివారం సమీక్షించారు. ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదార్లను ప్రోత్సహించాలని, ప్రతి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించాలని, మరుగుదొడ్లను కూడా నిర్మింపజేయాలని చెప్పారు. వందరోజుల లక్ష్యం కింద జిల్లాకు 7707 ఇళ్లను కేటాయించారని, వాటిని పూర్తి చేయాలని అన్నారు.

ఇంటింటికీ కుళాయి కనెక్షన్ పనులపై సమీక్ష

అమృత్ పథకం ద్వారా మున్సిపాలిటీల్లో ఇంటింటికీ కుళాయి పనులను వేగవంతం చేయాలన్నారు. మొదటి విడతలో మంజూరైన రూ.180 కోట్ల పనుల బిల్లుల చెల్లింపులలో ఇబ్బందుల్ని పరిష్కరించాలని, రెండవ విడతకు సంబంధించి రూ.258 కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత్ పథకం ద్వారా మంజూరైన పనులను పూర్తి చేయగలిగితే 8 మున్సిపాలిటీల్లోని దాదాపు 60 వేల ఇళ్లకు కుళాయి ద్వారా నీరు అందించవచ్చన్నారు.

స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికలు రూపొందించాలి

నీతి అయోగ్ సహకారంతో రూపొందించిన స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా రానున్న ఐదేళ్లకు సంబంధించి జిల్లా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. దీనిపై జెసి సూరజ్‌తో, కలిసి అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ముసాయిదా డాక్యుమెంట్ ఈనెల 21 నుండి అక్టోబర్ 5 వరకు ఐటీ శాఖ వెబ్సైట్లో ఉంటుందని, ప్రజల నుండి వచ్చిన సూచనలు, సలహాలు పరిగణనలో తీసుకుని జిల్లా, మండల యాక్షన్ ప్లాన్ వచ్చేనెల 15 నాటికి రూపొందించాలని చెప్పారు. తుది ముసాయిదాను సమీక్ష కోసం 22న సిఎంకు సమర్పించాల్సి ఉందన్నారు. స్థానికంగా లభించే వనరులతో, విలువ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి, ప్రాథమికంగా వ్యవసాయ, పారిశ్రామిక సెక్టార్లు, ఉద్యాన, ఆక్వా రంగం, ఫుడ్ ప్రాసెసింగ్, సామాజిక అభివృద్ధి విద్య, ఉద్యోగాల కల్పన పారామీటర్లను పొందుపరుస్తూ జిల్లా యాక్షన్ ప్లాన్ రూపకల్పన చేయాలని సూచించారు. పారిశ్రామిక వేత్తలు, విద్యావేత్తలు, రైతులు, బ్యాంకర్లు, వివిధ సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థల సమావేశాలను ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించాలన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలన్నారు.

అరకొర పనులు.. వాహనదార్లకు ప్రమాదాలు..

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక కళామందిర్ సెంటర్ నుంచి చీరాల వెళ్లే ప్రధాన రహదారి నరసింహ స్వామి గుడి మలుపులో ఇటీవల వానలకు పడిన గుంతను పూడ్చడానికి మున్సిపల్ సిబ్బంది ఇటీవల కంకర వేశారు. అయితే దానిపై తారు వేయకపోవడంతో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. రాళ్లపై వాహన టైర్లు ఎక్కినప్పుడు అదుపు తప్పి పక్కన ఇళ్లల్లోకి వెళ్లడమో, మరో పక్కకు తిరగడం వల్ల వెనక నుండి వచ్చే వాహనాలు తగిలి గాయాలు కావడం, వాహనదార్లు కింద పడడం వంటివి జరుగుతున్నాయి. ఈ ప్రదేశం మూల మలుపులో ఉండడంతో కొన్నిసార్లు వాహనదార్లు జారి కాల్వలో పడుతున్నారు. ఇళ్లలోకి సైతం దుమ్ము చేరుతోంది. దీనిపై అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

నీట చిక్కిన పశువైద్యశాల

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని పశు వైద్యశాల దినావస్థలో ఉంది. చిన్నపాటి వర్షానికి నీట మునగటం పరిపాటైంది. స్లాబ్ అంతా పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటకు వచ్చాయి. నాలుగు దశాబ్దాల క్రితం నిర్మితమైన ఈ భవనం మరమ్మతులను గత ప్రభుత్వం విస్మరించింది. దీనికితోడు ఈ భవనం లోతట్టు ప్రాంతంలో ఉండడంతో గ్రామములోని మురుగు నీరంతా ఇక్కడే చేరుతోంది. ప్రస్తుత పాలకులైనా ఆ ఆస్పత్రిపై శ్రద్ధ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు నిర్వహిస్తున్న శిక్షణ శనివారం ముగిసింది. వ్యాపారం ప్రారంభించాలనుకున్న వారు బ్యాంకుల నుండి రుణాల ఏ విధంగా పొందాలి, కావాల్సిన ధ్రువపత్రాలు ఏమీటనే అంశాలను, రాయితీలను వివరించారు. వ్యాపారం ప్రారంభించే వారికీ ఎదురయ్యే సమస్యలు గురించి తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు, మాస్టర్ ట్రైనర్ ఎం.బాలకృష్ణరాజు, హేమాద్రి, కాలేజీ ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే చదువు, ఉద్యోగాల్లో రిజర్వేషన్

ప్రజాశక్తి - మాచర్ల

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైనా ప్రత్యేక అసక్తి చూపాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి సూచించారు. స్థానిక జెడ్‌పి బాలుర హైస్కూల్ ఆవరణలో ఆటల పోటీలను ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. సెల్‌ఫోన్ పట్ల వ్యామోహన్ని వీడాలని, మితిమీరి వినియోగించి జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు. సరైన మార్గాన్ని ఎంచుకోని ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం, వికాసం ఉంటుందన్నారు. క్రీడల్లో స్నేహ భావాన్ని చూపాలన్నారు. క్రీడల్లో రాణించటం వల్ల ఉన్నత చదువుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, ఎంపిడిఓ కె.సరోజినీ దేవి, కమిషనర్ నాగేశ్వరరావు, టిడిపి నాయకులు కేశవరెడ్డి, ఎం.చినవెంకటరామిరెడ్డి, వై.మల్లికార్జునరావు, హెచ్‌ఎం రామారావు, రామాటాకీసు జాని, వజ్రం నాయక్, ఆన్వర్‌బాషా, నాగూర్‌బాషా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్థానిక బ్రహ్మానాయుడు జెడ్‌పి పాఠశాలలో మూడ్రోజులుగా నిర్వహిస్తున్న ఆటల పోటీలు శనివారం ముగిశాయి. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగా, చెస్, అథ్లెటిక్స్‌లో అండర్ -14, అండర్ -17 జట్లకు బాలబాలికలను ఎంపిక చేశారు. ఎంపికైన వారు ఈనెల 24 నుంచి 27 వరకు నియోజకవర్గం స్థాయి పోటీల్లో పాల్గొంటారని మండల క్రీడా కో-ఆర్డినేటర్ స్వర్ణరాజు తెలిపారు. హెచ్‌ఎం అనంత శివ, ఎస్‌ఎంసి చైర్మన్ బాలు నాయక్ , పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు మోదినిసా, పిఇటిలు శ్రీనివాసరావు, చిన్నరత్తయ్య, అంజమ్మ, కాళేశ్వర రావు, రమేష్, సువార్త, ప్రమీల, రేణుక పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండల స్థాయి అండర్-14, అండర్-17 బాలబాలికల ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ జట్ల ఎంపికలు నందిగామ జెడ్‌పి పాఠశాలలో శనివారం జరిగాయి. ముఖ్యఅతిథిగా టిడిపి నాయకులు డి.నాగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ క్రీడాకారులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని, ఆరోగ్యంగా ఉండడానికి క్రీడల దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.రమాదేవి, టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎ.సాంబయ్య, ఎంఇఒలు ఎ.శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు, ఖోఖో అసోసియేషన్ చైర్మన్ డి.కోటేశ్వరరావు, క్రీడల మండల కో-ఆర్డినేటర్ బి.అనిల్ దత్తా నాయక్, హెచ్‌ఎంలు కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు సెయింట్ ఆన్స్ విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి - క్రోసూరు

అనంతపురం శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, పరిధిలోని క్యాంపస్ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ

చూపారు. పాఠశాలకు చెందిన బి.చందన, బి.తనుజ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వీరు నవంబర్‌లో జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం మహిస్తారని ప్రిన్సిపాల్ సిస్టర్ మేరీ రజిత, పిఇటి ఎం.వెంకటరావు తెలిపారు.

జెవివి ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు జయంతి

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని నారాయణ స్కూల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు జయంతి శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ పివి.సుబ్బారావు పూలమాలలేసి నివాళుర్పించారు. గురజాడ రచనల్లోని గొప్పతనాన్ని వివరించారు. పుత్తడి బొమ్మ పూర్ణమ్మ, కల్యాశుల్కం గేయాలు పాడి వినిపినాచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జెవివి డివిజన్ ఆధ్యక్షురాలు చెరుకూరి సృజన, రాష్ట్ర కార్యదర్శి డి.బుజ్జిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తచట్టాలపై న్యాయ నిపుణులు, పోలీసులకు అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలపై న్యాయ నిపుణులు, పోలీస్ అధికారులకు అవగాహన కార్యక్రమం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని రామిరెడ్డిపేట ఒ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. ఎస్పీ కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించచగా కేసు నమోదు, ఛార్జిషీట్ దాఖలు, ఈ క్రమంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమనించడంపై ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ మధుసూదనరావు వివరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించిన పిపిలు, ఎపిపిలు 39 మంది పాల్గొన్నారు.

విపత్తులను ఎదుర్కోవడంపై న్యూటన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి- మాచర్ల

విపత్తులను ఎదుర్కొంనేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సమన్వయకర్త బండి సురేష్ అన్నారు. మాచర్ల మండలంలోని న్యూటన్స్ ఇన్సిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమం శనివారం జరిగింది. బండి సురేష్ మాట్లాడుతూ హఠాత్తుగా ఎదురయ్యే విపత్తుల నుండి తమని తాము రక్షించుకోవటంతో బాటు ఇతరులను రక్షించటం ముఖ్యమని చెప్పారు. గుండె పోటు వచ్చిన వెంటనే ఎలా స్పందించాలో తెలిపే ప్రాథమిక చికిత్స, అగ్ని ప్రమాదాల్లో మంటలను అదుపు చేయటం, వరదల వల్ల వచ్చే ఇబ్బందులను ఎదుర్కోవడం తదితర 16 అంశాలపై శిక్షణిచ్చారు. సత్యసాయి సేవా సంస్థల పల్నాడు జిల్లా అధ్యక్షులు సిహెచ్.ఉమామాధవ్, నాగమల్లేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, సెక్రటరీ జె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

తెనాలి, గుంటూరు రూరల్ మండలంలో వినతులు అందజేస్తున్న నాయకులు



పంట నష్టం నమోదు గడువు పొడిగించాలి

ప్రజాశక్తి తెనాలి

భారీ వర్షాలు వరదల కారణంగా పంట నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లింపుకు సంబంధించి నమోదు ప్రక్రియ గడువు నెలరోజులు పెంచాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ములక శివసాంబిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం హాఫ్ పేట, కాజీపేట కొలకలూరు నందివెలుగు గ్రామాలలో పర్యటించిన వారు రైతుల సమస్యలు తెలుసుకున్నారు. రైతులు తులాబందుల వెంకట కృష్ణారావు, జి ప్రమీల రాణి, శ్రీనివాసరావు పలు సమస్యలు నాయకుల దృష్టికి తెచ్చారు. కొన్ని భూములు వెబ్లాండ్‌లో నమోదు కాకపోవడం, భూ యజమానులు సుదూర ప్రాంతాలలో ఉండటం, మరికొన్ని సొసైటీ భూములు ఉన్న నేపథ్యంలో వెబ్లాండ్లో వివరాలు అందుబాటులో లేవన్నారు. సకాలంలో పరిహారం కోసం ఆ భూములు సాగు చేస్తున్న రైతులు దరఖాస్తు చేసుకోలేకపోయారని, ఫలితంగా రైతులు నష్టపోయే పరిస్థితిలో ఉన్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని దరఖాస్తు గడువు పెంచాలని వారు కోరారు. అలాగే ఎకరాకు రూ రూ.20వేల చొప్పున పెట్టుబడి సాయం అందించాలని వారు డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాలలో వినతి పత్రాలు సమర్పించారు. వారి వెంట రైతులు ఉన్నారు.

ఎర్రవాగు ముంపు నుండి పంటలను కాపాడాలి

ప్రజాశక్తి-గుంటూరు : ఎర్రవాగు వలన నష్టపోతున్న పంటలను కాపాడ టానికి వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్య దర్శి కంచుమాటి అజయ్ కోరారు. శనివారం గుంటూరు రూరల్, జొల్లగడ్డ గ్రామంలో సచివాలయ కార్యదర్శికి, ఆర్‌బికె అధికారులకు రైతుల సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సుమారు 300 ఎకరాలు ఎర్రవాగువల్ల ముంపునకు గురై, గత దశాబ్దకాలంగా పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని తెలిపారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంటూరు చుట్టుపక్కల గోరంట్ల ప్రాంతాల నుండి, రియల్ ఎస్టేట్ వెంచర్ల నుండి వచ్చిన నీరు మొత్తం ఎర్రవాగులోకి చేరాయని, ఎర్రవాగు పూడిక, పిచ్చి కంపలతో నిండి పోవడంతో వరద నీరు పొర్లి పంట పొలాలను ముంచేసిందన్నారు. రైతు, కౌలు రైతులు భారీగా నష్టపోతున్నారన్నారు. దీనిపై రైతు సంఘం గత నాలుగేళ్ళుగా పోరాటం చేస్తుందన్నారు. గత నెలలో కలెక్టర్‌తో జరిగిన చర్చల్లో కలెక్టర్ ఇంజినీర్లతో మాట్లాడి, అంచనాలు తయారు చేయించారని, ఎమ్మెల్యే కూడా ఆమోదం తెలిపారన్నారు. కానీ ఇంత వరకూ నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభించలేదన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు, సబ్సిడీలు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలు వెంటనే ఇవ్వాలని, పాడి రైతులకు సబ్సిడీతో రుణాలు ఇచ్చి , దాణా ఉచితంగా ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఇమ్మడి రామారావు, బండి రాధాకృష్ణమూర్తి, జొన్నల కోటిరెడ్డి, గుండబోలు శివరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నగర సుందరీకరణకు శాఖలు సహకరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో వాయు కాలుష్యం, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్లు, డ్రైన్లపై ఆక్రమణల తొలగింపునకు జిఎంసితో పాటుగా ట్రాఫిక్‌పోలీస్, డిటిసి, విద్యుత్, కాలుష్య నియంత్రణ మండలి, ఆర్టీసి, ఆర్‌అండ్‌బి శాఖల సమన్వయంతో సంయుక్త కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర సుందరీకరణ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు జిఎంసితోపాటు ఇతర శాఖలు కూడా కలిసి రావాలన్నారు. ముఖ్యంగా వాతావరణ కాలుష్యానికి కారణమైన లైఫ్ టైం ముగిసిన వాహనాలను రవాణా అధికారులు కట్టడి చేయాలని, జిఎంసి చెందిన అటువంటి వాహనాలను నిబంధనల మేరకు స్క్రాప్‌కి పంపాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్, ఆర్టీసీ అధికారులు సహకరించాలన్నారు. నగరంలోని ప్రధాన రోడ్ల వెంబడి ఫుట్‌పాత్‌లు, రోడ్ల ఆక్రమణ చేసి, వ్యాపారాల చేసుకొని, ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కల్గిస్తున్నారని, అటువంటి ఆక్రమణదారులకు విద్యుత్ సౌకర్యం తొలిగించాలని, నూతనంగా ఎక్కడా కనెక్షన్ ఇవ్వవద్దని సిపిడిసిఎల్ అధికారులకు స్పష్టం చేశారు. రోడ్ల వెంబడి అనారోగ్యకర వాతావరణంలో ఆహార పదార్థాలు విక్రయిస్తున్న వారిపై రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలని, అందుకు జిఎంసి ప్రజారోగ్య అధికారులు సహకరిస్తారని ఫుడ్ కంట్రోల్ విభాగ అధికారులకు తెలిపారు. నగరంలోని ఆర్‌అండ్‌బి రోడ్ల ఆక్రమణలపై నివేదిక ఇవ్వాలని, అలాగే జిఎంసి పరిధిలోని ఆర్‌అండ్‌బి రోడ్లను జిఎంసికి బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సిటి ప్లానర్ రాంబాబు, ఎస్.ఈ. శ్యాంసుందర్, ఎంహెచ్ఓ మధుసూదన్, ట్రాఫిక్ డిఎస్పీ రమేష్, ఆర్టీఓ సత్యనారాయణప్రసాద్, సిపిడిసిఎల్ ఈఈ శ్రీనివాసబాబు, ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఎస్.ఈ. నాగిరెడ్డి, ఆర్టీసి ఆర్‌ఎం రవి కాంత్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు తదతరులు పాల్గొన్నారు.

కొత్త టెక్నాలజీతో డొంక రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాల మండలంలో కొత్త టెక్నాలజీతో ఉపాధి హామీ పథకం కింద డొంక రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పంచాయతీరాజ్ ఎస్‌సి బ్రహ్మయ్య తెలిపారు. దుగ్గిరాల పరిసర ప్రాంతాలలో డొంకరోడ్లను శనివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రూ.2మూడు కోట్ల 20 లక్షలతో జిల్లాలోనే మొట్టమొదటి సారిగా దుగ్గిరాల మండలంలో డొంక రోడ్ల నిర్మాణం సిసి రోడ్లు కల్వర్టుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో ఆన్లైన్ చేసి ఈ నెల చివరకు పనులు ప్రారంభించ నున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో వర్షం కురిస్తే నేల ఎక్కువ బురద అవుతుందని అందువలన స్టెబిలైజేషన్ ఆఫ్ ల్యాండ్ అనే క్రొత్త టెక్నాలజీ ఉపయోగించి డొంక రోడ్లు వేస్తామన్నారు. మట్టి ఇసుక కలిపి రోటవేటర్‌లో వేసి ఆపై గ్రావెల్ వేసి రోడ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. 20 అడుగుల వెడల్పుతో వర్షం కురిసినప్పటికీ రైతుల ఇబ్బంది పడకుండా ఈ డొంక రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అడ్వైజర్లు ప్రభాకర్ రెడ్డి నరసింహారావు తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు వెంకటరావు వాసిరెడ్డి సుధాకర్ నిమ్మగడ్డ నాని పాల్గొన్నారు.

ప్రభుత్వానికి జెడ్పీ ఛైర్‌పర్సన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వంలో సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, హామీల అమలుకు కృషి చేస్తుందని, ప్రజలందరూ మెచ్చుకుంటు న్నారని జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, టిడిపి నాయకులు కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. శనివారం జెడ్పీ బంగ్లాలో హెనీ క్రిస్టినా, కత్తెర సురేష్‌కుమార్ రాష్ట్ర

ప్రభుత్వం వందరోజులు పూర్తి చేసుకున్న మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చారని, పంచాయ తీలకు నిధులు విడుదల చేశారని, పింఛన్లు పెంచారన్నారు. అన్నార్తులకు అండగా అన్నా క్యాంటిన్లు ప్రారంభించా రన్నారు. ఇది మంచి ప్రభుత్వమని కితాబిచ్చారు. ఇటీవల వరదల సందర్భంగా చంద్రబాబునాయుడు బాధితులను ఆదుకోవటానికి బస్సులోనే ఉండి పర్యవేక్షించారని, ప్రజలందర్నీ ముంపు నుండి బైటకు తీసుకొచ్చారన్నారు. రానున్న రోజుల్లో ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

అంతర్జాతీయ శాంతి దినోత్సవం

ప్రజాశక్తి - తెనాలి

ప్రజలను శాంతి మార్గంలో పయనింప చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఇస్కఫ్ జిల్లా నాయకురాలు శ్రీదేవి అన్నారు. స్థానిక గాంధీ నగర్ లోని ఇస్కఫ్ కార్యాలయంలో శనివారం జరిగిన అంతర్జాతీయ శాంతి దినోత్సవంలో ఆమె మాట్లాడారు. సభకు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు బెజ్జంకి నాగమణి అధ్యక్షత వహించారు. శ్రీదేవి మాట్లాడుతూ అధికారికంగా ప్రపంచ శాంతి దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని ఆ సందర్భంగా ఈ సభ జరిగిందని చెప్పారు. మన తర్వాతి తరాల వారిని యుద్ధ విపత్తు నుండి రక్షించడం శాంతియుత మార్గంలో నడిపించడం, న్యాయం, అంతర్జాతీయ చట్టం యొక్క సూత్రాలకు అనుగుణంగా శాంతి ఉల్లంఘనకు దారి తీసే పరిస్థితులను సర్దుబాటు చేసేందుకు అంతర్జాతీయ శాంతి దినోత్సవం నిర్వహణ ఉద్దేశంగా చెప్పారు. సభలో నూకల భాస్కరరావు, బొల్లిముంత కష్ణ, విజయ సారధి, నీలాంబరం, చందు సూర్య, విజయలక్ష్మి, మధు దేవి పాల్గొన్నారు

పారిశుధ్య పనులు పరిశీలించిన ఛైర్‌పర్సన్

ప్రజాశక్తి-తెనాలి : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం మునిసిపల్ ఛైర్ పర్సన్ తాడిబోయిన రాధిక 10, 24, 40 వ వార్డులలో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పనులను పరిశీలిం చారు. పర్యటన లో కమిషనర్ బి. శేషన్న, ఎంహెచ్ఓ డాక్టర్ కె.హెలెన్ నిర్మల, శానిటేషన్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

24 నుండి అండర్-19 క్రీడాజట్ల ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు క్రీడాపోటీల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శి జి.నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న రెజ్లింగ్ ఎంపికలు అచ్చంపేటలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల కళాశాలలో, మోడరన్ పెంటాథ్లన్ ఎంపికలు గోరంట్లలోని నెక్ట్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో, 28వ తేదీన త్రోబాల్ ఎంపికలు బాపట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో, బాస్కెట్ బాల్, బాక్సింగ్ ఎంపికలు చిలకలూరిపేటలోని ఏఎంజి కళాశాలలో జరుగుతాయన్నారు. కావున ఆయా ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు 2006 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించి ఉండాలని, ప్రిన్సిపాల్ సంతకం చేసిన పదో తరగతి మార్కుల జాబితా జిరాక్స్‌ను తప్పనిసరిగా తీసుకొని పోటీలకు హాజరు కావాలని సూచించారు.

ఉచిత కరెంటుకు జీవో వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత కార్మికులకు 200 యూనిట్లు కరెంటు ఉచితం పథకమునకు జీవో వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, అధ్యక్షులు కే శివ దుర్గారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత చేనేత కార్మికులకు 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తామని చెప్పి ఈ సంవత్సరం ఆగస్టు 7వ తేదీన జరిగిన చేనేత జాతీయ దినోత్సవంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని అన్నారు. చేనేత మంత్రి సవిత ను కలిసి వెంటనే జీవో ఇవ్వాలని కోరగా జీవో ఇస్తామని తెలిపారని చెప్పారు. చేనేత కార్మికులు కరెంటు కార్యాలయాల్లో దరఖాస్తులు ఇస్తుంటే కరెంటు ఆఫీసుల్లో అధికారులు ఇంకా తమకు జీవో రాలేదని రాగానే చర్యలు తీసుకుంటామని చెబుతున్నారని పేర్కొన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులను అభినందిస్తున్న చంద్రబాబునాయుడు

జైన్ హైస్కూల్ విద్యార్థులకు సిఎం ప్రశంసలు

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో పదో తరగతి-2024లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. స్కూల్ డైరెక్టర్ ఎం.డి.మున్ను, ప్రిన్సిపల్ కనకదుర్గ, విద్యార్థులు ముఖ్యమంత్రిని శనివారం క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా టెన్త్ ఫలితాల్లో షేక్ రఫీ 586, జి.వెంకట చరిష్మా 567, కె.బానుప్రసాద్ 565, సిహెచ్ భాగ్యలక్ష్మి 564, ఎం.శశాంక్ 560, జి.చరణ్‌తేజ 556, షేక్ ముస్కాన్ 555, ఎం.భవ్య 555, వై.భార్గవి 554, షేక్.అక్రమ్ హుసేని రెహాన్ 552, షేక్ నసీమా 550, పి.అర్షియా సుల్తానా 550 మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. పైతరగతులలో బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సిఎం సూచించారు.

ఎన్‌సిసి 'బి' సర్టిఫికేట్ పరీక్షలలో

హిందూ ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజి విద్యార్థులు 2024, మార్చిలో నిర్వహించిన ఎన్‌సిసి 'బి' సర్టిఫికేట్ పరీక్షలకు 15 మంది హాజరు కాగా 6 గురు 'ఏ' గ్రేడ్‌లో, 9 మంది 'బి' గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియచేశారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణతా సాధించిన విద్యార్థులకు ఎన్‌సిసి జూనియర్ కమాండింగ్ ఆఫీసర్ కృష్ణ, హవల్దార్ చిరంజీవి సర్టిఫికెట్స్ అందచేశారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదన రావు, ఎన్‌సిసి ఎఎన్ఓ లెఫ్టినెంట్ సి.హెచ్.అజిత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

సెయింట్ ఆన్స్‌లో స్వాగత వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు : గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో శనివారం డిగ్రి ప్రథమ సంవత్సరం విద్యార్థిను లకు స్వాగత వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సంధ్య అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రావిణ్యం సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, పాల్గొన్నారు.

అక్రమ రవాణాపై కఠిన చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గోవులను కబేళాలకు అక్రమంగా రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం నరసరావుపేట కలెక్టరేట్‌లో గోవుల అక్రమ రవాణా నివారణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, వెటర్నరీ డాక్టర్లు, రవాణా సిబ్బందితో ప్రత్యేక టీములు ఏర్పాటు చేస్తామన్నారు. హైవేలు, పశు

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి కంచి శ్రీనివాసరావు

వుల సంతల వద్ద నిరంతరం పర్యవేక్షణ ఉండేలా గస్తీ నిర్వహిస్తామన్నారు. నిబంధనల ప్రకారం వెటర్నరీ డాక్టర్లు ధృవీకరించిన గోవులను, పర్మిట్ ఉన్న వాహనాలలో, పరిమిత సంఖ్యలో మాత్రమే కబేళాలకు తరలించాల్సి ఉంటుందన్నారు. మున్సిపాల్టీల్లో సంతల నిర్వహణ కమిటీల ద్వారా చట్ట ప్రకారం పశువధ, పశువుల రవాణా చేయడంపై అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రధాన రహదారుల్లో తనిఖీలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో కె.వినాయకం, ఆర్డీవోలు సరోజిని (నరసరావుపేట), రమణా కాంత్ రెడ్డి(గురజాల), మురళి కష్ణ(సత్తెనపల్లి), డిటిసి పరంధామరెడ్డి, పశు సంవర్థక శాఖ జెడి కాంతారావు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి లక్ష్యాలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి పటిష్టమైన కార్యాచరణను రూపొందించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భానుప్రసాద్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీహరిబాబును కోరారు. పట్టణంలో ప్రధానంగా అనేక ప్రాంతాలలో రోడ్లపై గుంతలు ఏర్పడి వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. విజయబ్యాంక్ సెంటర్ నుండి ఆర్‌విఎస్‌సివిఎస్ హైస్కూల్‌కు వరకు, సాంబశివ నగర్ నుండి సింగ్‌నగర్ వరకు రోడ్లు గుంతలమయం అయ్యాయన్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు అదుపుతప్పి కాల్వల్లోకి వెళ్తున్నాయని వాపోయారు. లక్షకుపైగా ద్విచక్ర వాహనాలు, 40 వేలకు పైగా కార్లు ఉన్నా, బయటకొస్తే ఎక్కడ పెట్టాలో తెలియక రోడ్లపైనే పార్కు చేసుకొనే పరిస్థితి నెలకొందన్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. పట్టణ పరిసర ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల కారణంగా గత ఐదు సంవత్సరాలలో 200 మందిపైగా చనిపోయారని, అనేక మంది క్షతగాత్రులై దీర్ఘకాలంగా అంగవైకల్యాన్ని అనుభవిస్తున్నారన్నారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు గతంలోనే తన ఎంపీ ఫండ్స్ నుండి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినా సాకారం చేయడంలో వెనకబడ్డారన్నారు. తమరైనా స్పందించి పరిష్కారాలకు కార్యాచరణ లక్ష్యాలను రూపొందించి అమలు చేయాలని నూతన కమిషనర్‌ను కోరారు.

పట్టణ ఎస్ఐగా సంధ్యారాణి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణ ఎస్ఐగా సంధ్యారాణి బాధ్యతలు చేపట్టారు. ఆమె దాచేపల్లి ఎస్ఐగా పని చేస్తూ మాచర్ల టౌన్‌కు బదిలీపై వచ్చారు. అర్బన్ సిఐ ప్రభాకర్‌రావును ఎస్ఐ సంధ్యారాణిని మర్యాదపూర్వకంగా కలవగా ఆయన అబినంధించారు.

తిరుపతి లడ్డు కల్తీపై న్యాయవాదుల ఫిర్యాదు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

కొట్లాదిమంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే వెంకటేశ్వర స్వామి లడ్డులో కలుషితమైన పదార్థాలకు కారణమైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రముఖ న్యాయవాదులు డిఎస్‌పి ఎం.హనుమంతరావును కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల అధికారంలో ఉన్న ప్రభుత్వం తిరుపతి, తిరుమల దేవస్థానాలలో ప్రసాదాల తయారీలో జరిగిన అవకతవకలపై, అందుకు సహకరించిన గత టిటిడి చైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఓ ధర్మారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సీనియర్ న్యాయవాదులు ఎంఇ.చలపతిరావు, అనుమోలు జయరాం, చలువాది చినసత్యనారాయణ, కె.విజయ భాస్కర్‌రెడ్డి, దివ్వెల శ్రీనివాస్, పూదోటా రాజు, ఆర్.వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

పంచాయతీ, సచివాలయ సిబ్బందికి కంటి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - క్రోసూరు

శంకర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో క్రోసూరులో గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందికి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. ఈ వైద్య శిభిరంలో పలువురు వైద్యులు మాట్లాడుతూ శుక్లముల ఆపరేషన్ల కోసం ఎంపిక చేసిన వారికి ఉచిత బస్సు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆ బస్సులో వెళ్లి ఆపరేషన్లు చేయించుకుంటే మరలా తిరుగు ప్రయానం ఏర్పాట్లు చేస్తామన్నారు. శంకర్ కంటి ఆస్పత్రి ద్వారా గత కొన్నేళ్లుగా వేలాది మంది పేదలకు శుక్లంల ఆపరేషన్ చేయించి కంటి చూపు పొందేటట్లు చేయించామని చెప్పారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రభుత్వ ఉన్నత పాఠశాల విజయపురి సౌత్‌లో ఎన్ఎంఎంఎస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ పుస్తకాలను బిగ్ హెల్ప్‌ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ చైర్మన్ శ్రీషేక్‌చాంద్‌భాషా ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాసే విద్యార్థులకు అందజేయాలనే ఉద్దేశంతో పంపిణీ చేశారు. ఈ సంవత్సరం 8వ తరగతి చదివే విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు 40 మంది పరీక్షకు సన్నద్ధమవుతున్నారని వారు పేర్కొన్నారు. 40 మంది విద్యార్థులకు పుస్తకాలను ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు ఉప్పలూరిలక్ష్మి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ పాఠశాల బిగ్ హెల్ప్ ప్రాజెక్టు డైరెక్టర్ కోట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో ఎక్కువమంది బాగా కష్టపడి చదివి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు సెలెక్టు కావాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 2 అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం: 147/2014

బిట్వీన్:
అల్లాడి రాజా మాణిక్యం ....వాది
మరియు
జవ్వాజి వెంకాయమ్మ, వగైరాలు ...ప్రతివాదులు
టు,
D-12 : భాష్యం అప్పారావు, తండ్రి. శ్రీహరి రావు, నివాసం: వికాస్ నగర్, 8వ లైను, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.
D-13 : ఘంటా పున్నా రావు, తండ్రి. లక్ష్మీనారాయణ, శ్రీ లక్ష్మీ హౌసింగ్ ఎంటర్ ప్రైజెస్, 9/2 అరండల్ పేట, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.
D-14 : యెక్కంటి ఏడు కొండా రెడ్డి, తండ్రి. వెంకటేశ్వర రెడ్డి నివాస: డోర్ నెం:13-1-37, వడ్డవల్లి కాలనీ, సత్తెనపల్లి టౌన్, పల్నాడు జిల్లా.
D-15 : సజ్జ లక్ష్మీ దుర్గ ప్రసాద్,తండ్రి. రామయ్య, 9/2 అరండల్ పేట, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.
D-20: కోటిపల్లి మస్తాన్ రావు, తండ్రి.వెంకట సుబ్బయ్య, నివాస డోర్.నెం.7-20-1145, 29వలైను, శారదాకాలనీ, గుంటూరు.
D-21: జవ్వాజి రామ్ చరణ్ తేజ, తండ్రి.రామ కృష్ణ, నివాసం.గోరంట్ల గ్రామం, గుంటూరు (రూరల్ మం& జిల్లా).

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది: 30-09-2024**న **ఉ.గం.10-30ని.**లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో) వాయిదా తేది : 30-09-2024

పి. రవీంద్ర బాబు, వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S. No.790/2020

State Bank of India, RACPC, Guntur Rep. by its Manager – Recovery……Plaintiff
And
Krishnamurthulu Tyagaraju ….. Defendant
To.
Krishnamurthulu Tyagaraju,
S/o. Krishnamurthy,R/o. Block No.12,
Rajiv Gruha Kalpa Apartments,
Pedapalakaluru, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:15-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:15-10-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS:;GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE.No.60/2021

Between:
M/s.Chalapathi Chit Fund (P) Ltd., Guntur Rep. by its Manager/Foreman ...Disputant
Vs.
Mr. Amarthala Srikanth Mahesh and 9 Others .... Opponents
To.
Opp.8. Smt. Balusu Adi Lakshmi
W/o. B.Raguramaulu
Opp.9. Ballusu Anusha
D/o. Balusu Lava Kumar.
Opp.10. Balusu Hemanth
S/o. Balusu Lava kumar,
Opponents 9 & 10 are being minors, rep.by their Guardian & Mother Balusu Krishna Veni W/o. Balusu Lava Kumar.
Above opponents 8th to 10th are residing at D.No.54-119, Nandi velugu Road, Opp:Venkateswara swamy temple, Guntur city, Guntur

Please take notice that the above Dispute is filed against Opponents 8,9 and 10 and of you and 7 others for Recovery of Claim Amount and the same is posted on 08-10-2024 for the Appearance of you Before the Hon'ble Deputy Registrar of chits, Guntur at 2.00 PM. If you fail on that day that day the matter will be heard and decided ex-party basis on the material available.

(By the order of The Deputy Registrar of Chits, Guntur.)

Disputant
M/s.Chalapathi Chit Fund (P) Ltd.,Guntur
Rep. by its Branch Manager.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS:;GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE.NO.59/2021

Between:
M/s.Chalapathi Chit Fund (P) Ltd., Guntur Rep. by its Manager/Foreman ...Disputant
Vs.
Mr. Amarthala Srikanth Mahesh and 7 Others .....Opponents
To.
Op.6. Smt. Balusu Adi Lakshmi
W/o. B.Raguramaulu
Op.7. Ballusu Anusha
D/o. Balusu Lava Kumar.
Op.8. Balusu Hemanth
S/o. Balusu Lava kumar,
(Being Opp.7 & 8 are minors.rep.by their mother and Guardian Balusu Krishna Veni W/o. Balusu Lava Kumar).
Above opponents 6 to 8 are residing at Door No.54-119, Nandi velugu Road, Opp:Venkateswara swamy temple, Guntur city, Guntur.

Please take notice that the above Dispute is filed against Opponents 6,7 and 8 and of you and 5 others for Recovery of Claim Amount and the same is posted on 08-10-2024 for the Appearance of you Before the Hon'ble Deputy Registrar of chits, Guntur at 2.00 PM. If you fail on that day that day the matter will be heard and decided ex-party basis on the material available.

(By the order of The Deputy Registrar of Chits, Guntur.)

Disputant
M/s.Chalapathi Chit Fund (P) Ltd.,Guntur
Rep. by its Branch Manager.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S. No.731/2021

State Bank of India, RACPC, Guntur Rep. by its Manager – Recovery……Plaintiff
And
Adusumalli Venkata Sudheer Kumar & Another ….. Defendants
To.
D-1: Adusumalli Venkata Sudheer Kumar, S/o.Hari Prasada Rao,
D-2: Adusumalli Hari Prasada Rao, S/o. Sambasiva Rao,Both are R/o. # 7-16-194, 7/2 Srinagar, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:15-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:15-10-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:1083/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Jonnalagadda Prakash …….. Defendant
To.
Jonnalagadda Prakash,S/o. Jacob, R/o. #7-3-17, 1st Line, Bongaralabeedu, Guntur

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:04-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:04-10-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
O.S. No.353/2019

State Bank of India, RACPC, Guntur Rep. by its Manager – Recovery ……Plaintiff
And
Rajavarapu Divya & Others….. Defendants
To.
D-1: Rajavarapu Divya,D/o.Srinivasa Babu,R/o.# 23-7-16, Isukavagu Street, R.Agraharam, Guntur.

పై నెంబరు దావాలో 1వప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:03-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:03-10-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

మత్తు వదిలితేనే భవిష్యత్తు

మాదకద్రవ్యాలపై అరవింద హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రస్తుత పరిస్థితులలో కొంతమంది విద్యార్థులు తెలిసో తెలియకో మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారు. ఆ మత్తు వదిలితేనే భవిష్యత్తు అని బాల భవన్ నిర్వాహకులు అన్నారు. శనివారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్లో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ శేఖర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దని, భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అన్నారు. మత్తు పదార్థాల వలన బతుకు దుర్భరమైపోతుందన్నారు. స్నేహితులెవరైనా మత్తు పదార్థాలపై ప్రలోభ పెడితే వద్దని చెప్పాలని కోరారు. విద్యార్థి దశ నుండి ధూమపానం, మద్యం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. దీనివలన ఏకాగ్రత కోల్పోయి, మానసికంగా కృంగిపోతారన్నారు. అంతేకాకుండా నేర ప్రవత్తి వైపు ప్రేరేపించేలా మత్తు పదార్థాలు ఉంటాయన్నారు. మత్తు పదార్థాల వలన ఆరోగ్యం క్షీణించి, సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సంబంధాలను కోల్పోతారన్నారు. సరైన అవగాహన లేక మాధక ద్రవ్యాలకు బానిసలు అవుతున్న వారు యువకులే ఎక్కువమంది ఉంటున్నారని పేర్కొన్నారు. నీ తోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ బి.రమేష్ మాట్లాడుతూ మత్తుపదార్థాలకు అలవాటు పడిన బాలలను, యువతను డి-ఎడిషన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకురావచ్చున్నారు. ఈ చికిత్స అందించేందుకు నవజీవన్ బాల భవన్ సంస్థ నూజివీడులో బోస్కో డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇలాంటి సమస్యలతో ఉన్న విద్యార్థులకు, యువతకు నూజివీడు మండలం పోలసనపల్లిలో ఏర్పాటు చేసిన బోస్కో డి-అడిక్షన్ కేంద్రాన్ని ఉచితంగా 9490492020 నెంబర్‌కు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. అరవింద పాఠశాల ప్రిన్సిపల్ బి.ఇంద్రాణి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థినీవిద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. ప్రతివిద్యార్థీ మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అరవింద పాఠశాల అకాడమిక్ ఇన్‌ఛార్జి పద్మ చంద్రశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జిఎస్.రవిశంకర్, ఉపాధ్యాయులు జె.శ్రీనివాసరావు, బి.కొండానాయక్, జాన్సన్, ఎం.సాంబిరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో కొరవడిన పారదర్శకత

ప్రజాశక్తి - తెనాలి

భావితరాలను దృష్టిలో పెట్టుకుని దాదాపు రూ.100 కోట్లు నిధులతో పట్టణంలో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకం లక్ష్యాలను చేరుకోలేదని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షులు దరిశి శివకోటేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలో పలు ప్రాంతాలలో మురుగునీటిలో ఏర్పాటు చేసిన పైపులైనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రక్షిత మంచినీటి సరఫరా పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. కుళాయి కనెక్షన్లు ఇవ్వకుండా, ప్రజలే వద్దంటున్నారంటూ ప్రచారం చేశారని ఆరోపించారు. ఇప్పటికీ పూర్తిస్థాయిలో కుళాయి కనెక్షన్లు ఇవ్వలేదని వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి నాదెండ్ల మనోహర్ పూర్తి నివేదికను తెప్పించుకొని ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. అలాగే గతంలో కోకోకోలా కంపెనీకి నీటిని మళ్ళించాలన్న తీర్మానాన్ని రద్దు చేయాలని సంఘం తరపున కోర్టును ఆశ్రయించినట్లు గుర్తు చేశారు. ఇప్పటికైనా ఆ తీర్మానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. అలాగే పైపులైనులను మురుగునీటి కాల్వలో ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు డివియల్ సోమయ్య శాస్త్రి, ఆర్ఎస్ శంకరరావు, అబ్దుల్ ఆరిఫ్, అబ్రహం లింకన్, పి.రామ్మోహన్రావు, ఎస్.రాజేష్, వై.రమేష్ బాబు, ఎల్.చిరంజీవి పాల్గొన్నారు.

పైపులను పరిశీలిస్తున్న నాయకులు

మహాకవి గురజాడకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పాఠశాలలో శనివారం గురజాడ అప్పారావు జయంతి నిర్వహించారు. పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ జి.రత్తయ్య గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురజాడ చరిత్రను, ఆయన రచనలను, కథలను తెలియజేశారు. దేశభక్తి గేయాన్ని నృత్యరూపకంగా ప్రదర్శించారు. సెక్రెటరీ మాట్లాడుతూ గురజాడ రాసిన కన్యాసుల్కం నాటకంలో పాత్రలు ఆధునిక సమాజానికి దగ్గరగా ఉన్నాయన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురజాడ రాసిన దేశమును ప్రేమించుమన్న గేయం భూమి ఉన్నంతకాలం ప్రజలంతా అనుసరించదగిన సత్యం అన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

నవయుగ వైతాళికుడు, మహాకవి గురజాడ అప్పారావు 162 వ జయంతి సందర్భంగా శనివారం పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో గురజాడకు పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. తొలుత విశ్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు గారపాటి రమేష్, పాటిబండ్ల సాంబశివరావులు అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్‌బాబు, గారపాటి రమేష్ లు మాట్లాడుతూ గురజాడ అప్పారావు ఆనాడు సమాజంలో ఉన్న సాంఘిక దురాచారాలను, మూఢనమ్మకాల నిర్మూలనకు రచనల ద్వారా కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల కమిటీ కన్వీనర్ జంపని రామారావు.కో కన్వీనర్ కొత్త వెంకటశివరావు.సభ్యులు ముద్దన వెంకటేశ్వర్లు.చుక్కా యానాదులు, కాపు వెంకట సుబ్బారావు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

పొనుగుపాడు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురజాడ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుతగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పిఎన్ఎం నాయకులు ఎస్ఎం.వలి ఎం.రవీంద్ర, బాలబాలికులు పాల్గొన్నారు.

పొనుగుపాడు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

పెదనందిపాడులో గురజాడ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు భరోసా

ప్రజాశక్తి - మంగళగిరి

మొదటి వంద రోజుల్లోనే సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి పట్టణంలోని 14వ వార్డులో టిడిపి నాయకులు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' అనే నినాధంతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారుగా రూ 50 లక్షలతో మురుగు కాల్వల్లో ఎప్పటి నుంచో పేరుకుపోయిన మట్టిని తొలగించడం, నేషనల్ హైవే వెంబడి సర్వీస్ రోడ్ల పక్కన ఉన్న పెద్ద చెత్తకుప్పలను తొలగించడం, పేదలకు భోజనం అందించడం కోసం గతంలో ఆగిపోయిన మూడు అన్నా క్యాంటీన్ల ప్రారంభించడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. టిడిపి నాయకులు జి.దుర్గారావు, వి.మాధవరావు, వి.హనుమంతరావు, ఎ.లక్ష్మణ్, కె.కృష్ణ, జె.నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : రాష్ట్రంలో టిడిపి అధికారంలోనికి రాకతో అభివృద్ధికి రెక్కలొచ్చాయని ఇన్‌ఛార్జి ఎంపిపి షేక్ జబీన్ అన్నారు. మండల కేంద్రం దుగ్గిరాలలో వందరోజుల పాలన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. టిడిపి హయాంలో ప్రజలు స్వేచ్ఛను పొందారన్నారు. వరదలు లాంటి సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అనంతరం వివిధ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు, మాజీ ఎంపిపి వెనిగళ్ళకృష్ణ ప్రసాద్, దేవరపల్లి చంటి, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ పి.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి ఎం.శరత్ చిలువూరు గ్రామ సర్పంచి చిలువూరు మాణిక్యం, తోటకూర సీతారామయ్య పాల్గొన్నారు.

800 మందికి ఉచితంగా వైద్యసేవలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్‌నగర్ సెంటర్‌లో మెగా ఆయుర్వేద వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 800 మందికి ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. తమ దృష్టికి డెంగ్యూ, మలేరియా, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, చికున్ గున్యా తదితర వ్యాధులతో బాధపడే వారు వచ్చారని తెలిపారు. వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు.

స్వచ్ఛతా కార్యక్రమాల్లో వల్లభనేని వెంకట్రావు

ప్రజాశక్తి - తాడేపల్లి

స్వచ్ఛత హీ సేవలో తాడేపల్లి పట్టణంలోని సీతానగరం పుష్కర ఘాట్లు, మహానాడు వరకు గల గార్బేజీని పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు చీపురు పట్టి పుష్కర ఘాట్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెద్దఎత్తున స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల వరదలు వచ్చిన మహానాడు, సుందరయ్యనగర్ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య సంరక్షణకు అన్ని రకాల పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నన్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి హనుమంతరావు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

30న కార్మిక ప్రదర్శన, ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

సిఐటియు దేశవ్యాప్త పిలుపులో భాగంగా సెప్టెంబర్ 30వ తేదీన గుంటూరు వెంకటేశ్వరా విజ్ఞాన మందిరం నుండి కలెక్టరేట్ వరకూ నిర్వహించే కార్మిక ప్రదర్శన, ధర్నాలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్, ఎన్.ఎమ్.ఆర్ తదితర పేర్లతో అతి తక్కువ వేతనాలతో పని చేయించుకుంటూ కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారని విమర్శించారు.శాశ్వత స్వభావం కలిగిన పనులలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ఇతర పర్మినెంట్ కాని విధానంలో పని చేయించకూడదని చట్టాలు చెబుతున్నా పాలకులు పట్టించుకోవట్లేదన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వరంగ సంస్థలు, ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న పర్మినెంట్ కాని ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు దేశవ్యాప్త పోరాటానికి పిలుపు ఇచ్చిందని, దానిలో భాగంగా 30న జరిగే ప్రదర్శన, ధర్నాలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మున్సిపల్ హైస్కూల్లో ఆటల పోటీలు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక అయితానగర్ ఎన్ ఎస్ ఎస్ ఎం హైస్కూల్లో ఆటల పోటీలను తహశీల్దార్ కెవి.గోపాలకృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల దశలో క్రీడలలో నైపుణ్యాన్ని ప్రదర్శించడం ద్వారా విద్య, ఉపాధి అవకాశాలలో స్పోర్ట్స్ కోటా వర్తిస్తుందన్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సయ్యద్ ఖలేదా నసీం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. రోటరీ క్లబ్ ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ జయాపజయాలు సర్వసాధారణమని క్రీడలలో పాల్గొనడమే ముఖ్యమన్నారు. క్రీడల నిర్వహణకు బాబి జ్యోతుల రూ.10వేలను కన్వీనర్ ఎం.శ్రీనివాస్‌కు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో నష్టాలపై అవగాహన

ప్రజాశక్తి - తుళ్లూరు : బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ సిస్టర్స్ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జెడ్‌పి హైస్కూల్‌లో శనివారం అవగాహన కల్పించారు. అంగన్ వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి మాట్లాడారు.ఆడ పిల్లలకు 18, మగపిల్లలకు 21 ఏళ్ళు నిండకుండా పెళ్లిళ్లు చేయకూడదని అన్నారు. బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలు ఆరోగ్య పరంగా ఎన్నో సమస్యలకు గురవుతారని హెచ్చరించారు. లేనిపక్షంలో పుట్టబోయే బిడ్డలు బలహీనతగా పుట్టే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వర్ణలత, గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎ.పోతురాజు, హెచ్‌ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జనసేనలోకి రోశయ్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య శనివారం సాయంత్రం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కలిశారు. మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో రోశయ్య పవన్ కల్యాణ్‌ను కలిసి త్వరలో పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు వివరించారు. గత ఎన్నికల్లో వైసిపి గుంటూరు లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేసిన రోశయ్య టిడిపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ చేతిలో ఘోరపరాజయం పాలయ్యారు ఆ తరువాత ఆయన వైసిపికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆయన జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నారు. అధికారికంగా ఈనెల 25న పార్టీలో చేరునున్నట్టు తెలిపారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లికి చెందిన జొన్నా రాజేష్ శనివారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉండవల్లి నుంచి మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సెంట్రల్ ఆంధ్రజోన్ కన్వీనర్ బి.శంకర్, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు ఎ.తిరుపతిరావు ప్రారంభించారు. చిల్లపల్లి శ్రీనివాసరావు జనసేన కండువా కప్పి రాజేష్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎం.కిషోర్, రాజేష్ ఫ్రెండ్ సర్కిల్ పాల్గొన్నారు.

కళ్ళం కాలేజి అధ్యాపకుడికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

శ్రీనునాయక్‌ను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ తదితరులు

కళ్ళం హరనాథరెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం, అసిస్టెంట్ ప్రొఫెసర్ యం.శ్రీనునాయక్‌కు అన్నామలై విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. 'ఇంపాక్ట్ ఆఫ్ ఈ-వాలెట్ యూసేజ్ డ్యురింగ్ పోస్ట్ కోవిడ్ పాండమిక్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్' అంశంపై శ్రీను నాయక్ పరిశోధన చేశాడు. అన్నామలై యూనివర్సిటీ సంచాలకులు డాక్టర్ ఆర్.నారాయణగుప్త, డాక్టర్ ఆర్. మహేష్ గైడ్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమాశంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.బి రెడ్డి, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఇర్షాద్, కెరీర్ గైడెన్స్ విభాగాధిపతి డాక్టర్ పి.ఎల్ మాధవరావు శ్రీను నాయక్‌ను అభినందించారు.

హిందూ కళాశాలకు ఎల్లో స్టోన్స్ అందచేత

ప్రజాశక్తి-గుంటూరు

ఎల్లో స్టోన్స్ అందజేస్తున్న ఎస్‌విఎస్ లక్ష్మీనారాయణ

హిందూ కళాశాల ఉపాధ్యక్షులు, ఇన్‌టాక్ కన్వీనర్ ఎస్‌విఎస్ లక్ష్మీనారాయణ అమెరికా పర్యటన సందర్భంగా అమెరికాలో యోమింగ్ వాయువ్య మూలల్లోని ఎల్లో స్టోన్ ప్రాంతం నుంచి అగ్నిపర్వత విస్ఫోటం వలన వచ్చే లావా ప్రవాహ రాళ్ళల్లో అరుదైన ఎల్లో స్టోన్‌ను సేకరించి శనివారం కళాశాల భూగర్భ శాస్త్ర విభాగం వారికి అందచేశారు. ఈ సందర్భంగా వాటి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి మాట్లాడుతూ హిందూ కాలేజి భూగర్భ విభాగ శాస్త్రంలో అరుదైన రాళ్ల సేకరణ విశేషంగా జరుగుతుందని, రాష్ట్రంలోనే ఈ విభాగానికి మంచి గుర్తింపు ఉందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.యమ్. ప్రసాద్ సమాజంలో జియాలజీ డిపార్ట్మెంట్‌కి అధ్యయనాలకి ఎంతో ప్రాధాన్యత ఉందని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ కెవిఎస్ దుర్గాప్రసాద్ అరుదైన రాళ్ల సేకరణ వాటి అధ్యయనం ప్రాధాన్యతను వివరిం చారు. జియాలజి డిపార్ట్మెంట్ హెడ్ షేక్ జాన్‌సాహెబ్, కె.గురుబ్రహ్మం, అధ్యాపకుల సంఘ కార్యదర్శి పివి.రాము పాల్గొన్నారు.

గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్ నిర్మాణాలను తనిఖీ చేసిన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు, పట్టాభిపురం మెయిన్ రోడ్డులో ఉన్న గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్ నిర్మాణ పనులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళికాధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. వారు పొందిన అనుమతులు, జరుగుతున్న పనులను ప్రత్యక్ష్యంగా తనిఖీ చేశామని, జిఎంసి అధికారులు ఇచ్చిన షార్ట్‌ఫాల్స్ పూర్తిచేసే వరకు నిర్మాణ పనులను పూర్తిగా నిలిపివేయాలని 2024 జూలైలో ఇచ్చిన నోటీసు మేరకు నిర్మాణదారులు పనులు నిలిపివేయాలని కమిషనర్ తెలిపారు. తొలుత అపార్ట్మెంట్ నిర్మాణానికి తీసుకున్న అనుమతులు, జరుగుతున్న నిర్మాణ పనులను మ్యాప్ ద్వారా పరిశీలించి, మీడియా కథనాల్లో వచ్చిన అంశాలను అధికారులు, బిల్డర్లను అడిగి తెలుసుకొని స్వయంగా కొలతలు తనిఖీ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ గ్రీన్‌గ్రేస్ నిర్మాణం 2015లో ప్రారంభమైందని, తర్వాత మేనేజ్మెంట్ మారడం, నిర్దేశిత డాక్యుమెంట్లు జత చేయకపోవడంపై జిఎంసి పట్టణ ప్రణాళిక అధికారులు షార్ట్‌ఫాల్స్ నోటీసులు ఇచ్చారన్నారు. 2024 జూలైలో షార్ట్‌ఫాల్స్ క్లియర్ చేసే వరకు నిర్మాణ పనులు నిలిపి వేయాలని ఫైనల్ నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. మీడియాలో కథనాలు వచ్చిన వెంటనే పట్టణ ప్రణాళికాధికారులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పట్టణ ప్రణాళిక అధికారుల నివేదిక, తమ తనిఖీలో గమనించిన అంశాలను, చట్టపరంగా ఏమైనా అతిక్రమణలు జరిగాయా అని పరిశీలిస్తామన్నారు. పర్యటనలో సిటిప్లానర్ రాంబాబు, డిప్యూటీ సిటీ ప్లానర్ మహాపాత్రో, ఏసిపి మురళి, టిపిఎస్ రిజ్వాన, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

బొమ్మిడాల ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గుంటూరు

గత రెండున్నర దశాబ్దాలుగా తమ తండ్రి పేరున దత్తత తీసుకున్న పాఠశాల సమగ్ర అభివద్ధికి కషి చేస్తున్న బొమ్మిడాల శ్రీకష్ణమూర్తి ఫౌండేషన్ చైర్మన్ బొమ్మిడాల శ్రీకష్ణమూర్తి విద్యా, సామాజిక సేవలు ప్రశంసనీయమని పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఓలేటి హేమసుందరమ్మ పేర్కొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త బొమ్మిడాల శ్రీకష్ణమూర్తి జన్మదినం సందర్భంగా గారపాడులోని బొమ్మిడాల కోటిరత్నం జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యాపరంగా ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు రూ.5వేలు, రూ.3వేలు చొప్పున రూ.72వేలు ఉపకార వేత్తనాలు ఫౌండేషన్ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, మేనేజర్ మురళీధర్ రావుల చేతుల మీదుగా అందజేశారు. ఊటుకూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులు బాగా చదువుకొని తమ కాళ్ళపై తాము నిలబడాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు జివిబి వెంకటరావు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా లక్షలాది రూపాయలతో పాఠశాలలో నూతన భవనాలు, సైకిల్‌స్టాండ్, భోజన వసతిశాల, క్రీడామైదానం, అందించడంతోపాటు విద్యార్థులకు సైకిళ్లు, స్కాలర్‌షిప్‌లు, యూనిఫామ్స్ వంటి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నారని కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాటి వీరయ్య, టి.కృష్ణారెడ్డి, కె.సునీత, ఎం హనుమంతరావు, ఆర్.బుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు అందచేస్తున్న నాగేశ్వరరావు తదితరులు

దేశాభివృద్ధిలో యువత భాగస్వాములవ్వాలి

ఎపి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్

ఘనంగా విఐటి ఎపి విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవం

గవర్నర్ దంపతులకు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి తదితరులు

ప్రజాశక్తి -తుళ్లూరు

వికసిత్ భారత్ 2047 యొక్క లక్ష్యాన్ని సాధించటంలో యువత పాత్ర కీలకమని ఎపి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. శనివారం అమరావతిలోని విఐటి ఎపి విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అట్టహాసంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో క్లాస్ అఫ్ 2024 చెందిన 1665 మంది పట్టభద్రులకు డిగ్రీ పట్టాలను, 19 మంది బంగారు పతకాలు, 109 మంది ర్యాంకులు సాధించిన వారికి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. విట్ ఏపి విశ్వవిద్యాలయ విద్యార్థులుగా, దేశ నిర్మాణం మరియు అభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని విద్యార్థులను కోరారు. స్నాతకోత్సవంలో పట్టభద్రులయిన విద్యార్థులను అభినందిం చారు. విఐటి-ఎపి విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న అనేక నైపుణ్యాభివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమా లను కొనియాడారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో జూనియర్ కళాశాలలో చదివి మొదటి స్థానంలో నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు విఐటి-ఏపి విశ్వవి ద్యాలయంలో ఉచిత విద్య మరియు వసతి సౌకర్యాలను అందించే స్టార్స్ పథకం చాలా గొప్ప కార్యక్రమమని తెలియచేసారు.కష్టపడి, అంకితభావంతో పని చేసే విద్యార్థులు సవాళ్లు, సమస్యలు ఎదురైనా వాటి నుండి తమ విజయాలకు బాటలు వేసుకొని జీవితంలో అభివృద్ధి చెందుతారని, స్నాతకోత్సవం అనేది అంతం కాదని, అది నిరంతర అభ్యాసానికి నాంది అని అన్నారు. విఐటి ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ జి విశ్వనాథన్ మాట్లాడుతు విఐటి విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడం, భవిష్యత్ నాయకులను రూపొందించడంలో అంకితభావాన్ని కలిగి ఉందని అన్నారు. స్నాతకోత్సవం 2024 బ్యాచ్ విద్యార్థులు ప్రదర్శించిన కృషి, సంకల్పం, స్థితిస్థాపకతకు స్నాతకోత్సవం నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. తొలుత విట్ ఎపి విశ్వవిద్యాలయం వద్ద రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ఆయన సతీమణి సమీరా నజీర్ దంపతులకు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, ఎస్‌పి సతీష్ కుమార్ ఆర్‌డిఒ శ్రీకర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బోష్ గ్లోబల్ సాఫ్ట్వేర్ టెక్నాలజీస్ వైస్ ప్రెసిడెంట్ మరియు సెంటర్ హెడ్ అంజద్ ఖాన్ పటాన్, విఐటి వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్, విఐటి అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కాదంబరి ఎస్ విశ్వనాథన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటా రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, అకడమీక్ డీన్ డాక్టర్ ఎన్. మధుసూధన రావు, స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ ఖాదీర్ పాషా అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి సర్కారులో నెరవేరని ఆశలు

వీక్షణం

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటింది. ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న ఆశలు ఇంకా ఏమాత్రం నెరవేరడం లేదు. ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు వచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో అడుగులు తడపడుతున్నాయి. ఉచిత ఇసుక అందిస్తామని చెప్పినా ఆచరణలో ఇప్పటికీ పక్కా కార్యచరణ లేకుండా పోయింది. గత నెల రోజులుగా జిల్లాలో పూర్తిస్థాయిలో ఇసుక సరఫరా లేక బిల్డర్లు, భవననిర్మాణ కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వంలో ఎదురయిన ఇబ్బందులే ఇప్పుడు పునరావృత్తం అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని రీచ్‌లు ప్రారంభించి ఉచిత ఇసుక విధానం అమలు చేస్తే తక్కువ ధరకు అయినా ఇసుక ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. కానీ ఇప్పటి వరకు ఆదిశగా అడుగులు వేయడం లేదు. అలాగే ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలుకు కార్యచరణ ప్రకటించకుండానే 100 రోజులకే మా మంచి ప్రభుత్వం అంటూ ఇంటింటికి వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించడం అధికార పార్టీ నేతలకు ఇరకాటంలో పడేసింది. వారు కేవలం ఫించను దారుల ఇళ్లకు వెళ్లి వస్తున్నారు. సూపర్ సిక్స్‌తో పాటు ప్రధాన మేనిఫెస్టోలో అమలు చేయాల్సిన హామీలపై ఇంకా స్పష్టత లేదు. టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదంటూ వైసిపి సోషల్ మీడియాలో వ్యతిరేక ప్రచారం .జోరుగా చేస్తుంది. దీనిని అడ్డుకోవడానికి టిడిపి నాయకులకు కష్టతరంగా మారింది. ప్రధానంగా తల్లికి వందనల, అన్నదాత సుఖీభవ, మహిళలకు నెలకు రూ.1500, ఉచిత బస్సు, ఉచితంగా మూడు సిలిండర్లు, 50 ఏళ్లు దాటిన ఎస్‌సి, ఎస్‌టి,బిసిలకు పింఛన్లు మంజూరు, నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు, ఇలా మేనిఫెస్టోలు అమలు చేయని పథకాలపై వైసిపి వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఈ హామీలపై అర్హులైన లబ్ధిదారులు ఆశలు మాత్రం నెరవేరడం లేదు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఖచ్చితంగా ఇస్తున్నా తమకు రావాల్సిన బకాయిలపై ఇంత వరకు ప్రభుత్వం నుంచి స్పందన రావడం లేదని కూడా వారు అసంతృప్తిగా వున్నారు. దాదాపు ఏడాది నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు కాక, కొత్తగా అర్హులైన వారికి ఫించన్లు అందక సంబంధిత తరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డిఎస్‌సి విషయంలో కూడా తీవ్ర జాప్యం జరుగుతోందనే విమర్శ నిరుద్యోగుల నుంచి విన్పిస్తుంది. డిఎస్‌పి పరీక్షల ప్రక్రియ పూర్తయి తమకు ఉద్యోగాలు వచ్చే సరికి వచ్చే విద్యా సంవత్సరం కూడా ప్రారంభం అవుతుందనే భావన వారిలో వ్యక్తం అవుతుంది. అయితే గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అందువల్ల :హామీల అమలుకు కొంత సమయం పడుతుందని టిడిపి అగ్రనాయకులు కార్యకర్తలను సమాధాన పరుస్తున్నారు. అంతేగాక సామాజిక ఫించన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలకు పెంపుతో పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారు. అయితే వేర్వేరు కారణాలు చూపి ఎవరి పింఛన్లను ఎప్పుడు నిలిపివేస్తారోనన్న భయం కూడా వారిలో కొంతమందిలో లేకపోలేదు. అలాగే టిడిపి కార్యకర్తలకు, నాయకులకు నామినేటెడ్ పోస్టుల భర్తీ వ్యవహారం కూడా ఇంత వరకు కొలిక్కిరాలేదు. సీనియర్‌లకు పదవులు దక్కక వారిలో కూడా అంతర్లీనంగా అసంతృప్తితో ఉన్నారు. తాము గెలిస్తే ఈసారి మంత్రి ఖాయం అని భావించిన నలుగురు సీనియర్ ఎమ్మెల్యేలకు తీవ్ర నిరాశ ఎదురయింది. అయితే పార్టీ కోసం పనిచేసిన ద్వితీయ శ్రేణి నాయకులు కొత్త ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదన్న అసంతృప్తి టిడిపి వర్గాల్లో కూడా పెరుగుతోంది.

(ఎ.వి.డి.శర్మ)

రూ.4 లక్షలతో జిజిహెచ్‌లో మరమ్మతులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలో అవుట్ పేషంట్ నుంచి ఇన్ పేషంట్‌కు వెళ్లే కనెక్టివిటీ కారిడార్‌కు మరమ్మతులు చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం దెబ్బతిన్న కారిడార్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ వర్షాల వల్ల కారిడార్ పెచ్చులు ఊడిపోయిందని ఆయన చెప్పారు. దీనివల్ల రోగులు, వారి సహాయకులు అవుట్ పేషంట్ నుంచి ఇన్ పేషంట్‌కు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు ఆదేశించినట్లు ఆయన చెప్పారు. నాలుగు లక్షల రూపాయలతో మరమ్మతులు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఈ నెలాఖరు లోగా వీటి నిర్మాణం పూర్తి చేసి రోగుల ఇబ్బందులను తొలగిస్తామని ఆయన చెప్పారు.